తెలుగు దినపత్రిక

# సిరి

People's Voice
వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

09-07-2026

గురువారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 151

PUBLISHED FROM HYDERABAD | పేజీలు-8 | వెల:రూ.4 /–



తెలుగు దినపత్రిక సిరి People's Voice

RNI:TGTEL/26/A0381

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575


## కేంద్రంపై నెపం నెట్టడం తగదు

- మౌలిక సదుపాయాల ఏర్పాట్లు లేవు
- ధాన్యం కొనుగోలులో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

3



## తాడిచెర్ల2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తప్పుదోవ పట్టించే యత్నం
- మీడియా సమావేశంలో మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,జూలై 8, సిరిన్యూస్:

సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి

మిగతా 2వ పేజీలో..



## సింగరేణిని ఆదుకున్నది కేంద్రమే

- కాంగ్రెస్‌వి క్రెడిట్ పాలిటిక్స్
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

హైదరాబాద్, జూలై 8, సిరిన్యూస్ :

గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణి సంస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసి నష్టాల్లోకి నెట్టేస్తే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మాత్రమే సంస్థను బలోపేతం చేస్తూ కాపాడుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మీడియా

మిగతా 2వ పేజీలో..





## విద్యుత్ శాఖలో ప్రమాదాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి

- భద్రతపై నిర్లక్ష్యం చేస్తూ మీ కుటుంబాలకు క్షోభ పెట్టొద్దు
- ఒక్క ప్రాణనష్టం జరగని విద్యుత్ వ్యవస్థే లక్ష్యం
- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్
- ఫీల్డ్ సిబ్బందితో అత్యున్నత స్థాయి ముఖాముఖి సమావేశం

3

## టీసీ కావాలంటే కోరిక తీర్చాల్సిందే..!

- కొల్హాపూర్ పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ అరాచకం
- విద్యార్థినిపై అఘాయిత్యానికి యత్నించిన మార్క్ పోలోనియాస్
- ఆగ్రహంతో ప్రిన్సిపాల్ ప్రైవేట్ పార్టు కొరికిన మరో విద్యార్థి

3

# కాళేశ్వరం క్రెడిట్ పాలిటిక్స్..!



## హరీష్‌రావు సవాల్‌కు... సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్



- ఎవరి వ్యూహం ఫలించేను?
- సవాల్.. ప్రతిసవాల్ మధ్య హీటెక్కిన రాజకీయం
- ఇరుపార్టీల వార్ కు అసెంబ్లీ వేదిక అయ్యేనా ?
- ప్రశ్నార్థకంగా మారిన పంటల సాగు...
- అయోమయంలో అన్నదాత

(తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్):

తెలంగాణ రాజకీయాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం ఒక సాగునీటి వనరు కాదు. అదొక అధికార ఆయుధం. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు అది మకుటాయమానంగా నిలిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి అది పాత పాలకుల వైఫల్యాలను ఎండగట్టే పదునైన అస్త్రంగా మారింది. ఈ నేపథ్యంలో హరీష్ రావు విసిరిన 'మూడు నెలల ఇరిగేషన్ ఛాలెంజ్', దానికి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన 'అసెంబ్లీ కౌంటర్'

మిగతా 3వ పేజీలో..



## కాళేశ్వరం పై ఇంకెన్నాళ్లు కట్టుకథలు

నీళ్లు లేక రైతులు అవస్థలు పడుతుంటే చోద్యమా
గోదావరి నీళ్లు ఎత్తిపోయడమే శరణ్యం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, సిరిన్యూస్:

ఒకపక్క నీళ్లు లేక పల్లెల్లో రైతన్నల కన్నీళ్లు పెట్టుకుంటుంటే మరోపక్క మేడిగడ్డ కాడ లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా కిందకు పోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్

మిగతా 2వ పేజీలో..



3

## రెండున్నరేళ్ల పాలనలో 8 లక్షల ఇళ్ల మంజూరు

## కెనడా పెట్టుబడిదారులకు సీఎం ఆహ్వానం

- రాష్ట్ర ప్రగతి దిశ, ఉద్యోగ కల్పనపై కెనడా హైకమిషనర్ ప్రశంసలు
- కెనడా పర్యటనకు రేవంత్‌ను ఆహ్వానించిన క్రిస్ కూటర్

హైదరాబాద్, జూలై 8, సిరిన్యూస్ :

కెనడాతెలంగాణ మధ్య వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణల రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై కెనడా హైకమిషనర్ టు ఇండియా క్రిస్ కూటర్ బుధవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో చర్చించారు. తెలంగాణలో చేపడుతున్న భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు, పట్టణాభివృద్ధి

మిగతా 2వ పేజీలో..





## ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టుకు భూమి కేటాయింపు

2

- సీఎంను కలిసిన 'గోద్రెజ్' ప్రతినిధులు
- గోద్రెజ్ ఆయిల్ పామ్ ప్రాజెక్టుకు 113.5 ఎకరాల కేటాయింపు..

## గద్వాల్ విద్యుత్ సర్కిల్ బదిలీల రద్దు!

- సీఎండీ జితేష్ వి. పాటిల్ కీలక నిర్ణయం
- అక్రమ బదిలీలపై టీజీఎస్పీడీసీఎల్ యాజమాన్యం కొరడా
- బదిలీల రద్దుతో నిరసనలకు తెర
- 7 రోజులు ఖాళీగా ఉన్న ఎస్ఈ పోస్టుకు ఇంచార్జి
- సీఈ తీరుపై అసహనం
- 'సిరి' దినపత్రిక కథనంతో స్పందించిన యాజమాన్యం

సిరి ఎఫెక్ట్



3



Memo.CE(HRD&Trg)/GM(Adm)/AS(Estt)/PO(Estt-I)/264-D1/1/2026,Dt. 07.07.2026

Sub: TGSPDCL – Estt. – E.S. - **Alternate arrangement to the post of SE/Opn./Gadwal Circle** – Orders – Issued.

Ref: Memo.No.CE(GRD&Trg)/GM(Adm)/AS(Estt)/PO(Estt-I)/240-D3/26-2,Dt:29.06.2026

-:o0o:-

Consequent to Sri V. Srinivas Reddy, Superintending Engineer/Operation/Gadwal ... has transferred and posted as Superintending Engineer/DPE/Corp.Office ... M. Nagaraju, (Emp.Id.No.1065768), Divisional Engineer/M&P and TRE/Gadwal in addition ... his regular duties, is directed to Look after to the post of Superintending Engineer/Operation/Gadwal Circle, from date of assumption of charge until further orders.

2. **Sri M. Nagaraju, Divisional Engineer/M&P and TRE/Gadwal** is directed ... assume charge accordingly.

JITESH V.PATIL, I.A.S.,
CHAIRMAN & MANAGING DIRECTOR

To
Sri M. Nagaraju, Divisional Engineer/M&P and TRE/Gadwal.
Copy to
The Chief Engineer/Operation/Rural Zone/TGSPDCL.
The Superintending Engineer/Operation/Gadwal Circle/TGSPDCL.
The Pay officer/Corporate Office/TGSPDCL/Hyderabad.
– for making necessary entries in the Service Book.
The Accounts Offier(Expr.)/Gadwal Circle/TGSPCL/Hyd.
Stock file.

//FORWARDED :: BY ORDER//

PERSONNEL OFFICER

## తాడిచెర్ల గని సింగరేణికే

- తాడిచెర్ల బొగ్గు గని-2 సింగరేణికి కేటాయింపు
- ఫలించిన ఎంపీ వంశీకృష్ణ గడ్డం కృషి
- కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ
- ఉత్తర తెలంగాణకు ఉపాధి, అభివృద్ధికి ఊతం

3





## ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధిలో ముందడుగు



2

## ఉద్యమకారుల గుర్తింపే ప్రభుత్వ సంకల్పం

- రాజకీయాలకు అతీతంగా ప్రతి ఉద్యమకారుడికి న్యాయం చేస్తాం
- వివిధ విశ్వవిద్యాలయాల జేఏసీ నేతలతో ఉన్నత స్థాయి కమిటీ సమావేశం

2

# ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టుకు భూమి కేటాయింపు

హైదరాబాద్, జూలై 8, సిరిన్యూస్ :

ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, ఆర్ అండ్ డి కేంద్రం, సీడ్ గార్డెన్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమిని గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్ (కార్పొరేట్ వ్యవహారాలు) రాకేష్ స్వామి, గోద్రెజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగిలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై రాకేష్ స్వామి ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటువుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది. సీడ్ గార్డెన్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని ఆ సంస్థ ప్రభుత్వాన్ని కోరింది. ప్రాసెసింగ్ మిల్ కోసం రహదారిని విస్తరించాలని ముఖ్యమంత్రిని కోరగా టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు.

**సీఎంను కలిసి మలేసియా ఎంపీ**

మలేసియా పార్లమెంటు సభ్యుడు డాక్టర్ ఎం.శరవణన్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రీన్ గ్రోత్ ఎకనామిక్ సమ్మిట్ 2026లో పాల్గొనడానికి ఆయన హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సమ్మిట్లో పాల్గొన్న మరికొందరు అంతర్జాతీయ ప్రతినిధులు కూడా సీఎంను కలిశారు. పర్యావరణ, సామాజిక, పరిపాలనాపరమైన అంశాలతో పాటు మౌలిక సదుపాయాలు, ఏఐ వినియోగంతోపాటు భవిష్యత్తు పెట్టుబడులపై ముఖ్యమంత్రి, శరవణన్, అంతర్జాతీయ ప్రతినిధుల మధ్య చర్చ జరిగింది. సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# కెనడా పెట్టుబడిదారులకు సీఎం ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి

కార్యక్రమాలపై ప్రత్యేకంగా చర్చ జరిగింది. ముఖ్యంగా మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణ, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టుల్లో కెనడా భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలపై ఇరువురూ చర్చలు జరిపారు. తెలంగాణకెనడా మధ్య పెరుగుతున్న పారిశ్రామిక, ఆర్థిక సంబంధాలను ప్రస్తావించిన ఆయన ఇటీవల కెనడాకు చెందిన ప్రముఖ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. ఫిరాన్ టెక్నాలజీ గ్రూప్ హైదరాబాద్‌లో తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం, సీఐబీసీ (సీఐబీసీ) హైదరాబాద్‌లో తన గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ప్రారంభించడం వంటి పరిణామాలు తెలంగాణపై కెనడా కంపెనీల నమ్మకం, విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. దాంతోపాటు ప్రపంచ ప్రసిద్ధి చెందిన క్యాపిటల్ సంస్థ సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ హైదరాబాద్‌కు చెందిన సీటీఆర్ ఎల్ఎస్ డేటా సెంటర్‌స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుని పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం రాష్ట్ర పెట్టుబడి సామర్థ్యాన్ని మరింత బలపరిచిందని క్రూటర్ చెప్పారు. ఈ సందర్భంగా ఐటీ, లైఫ్ సైన్సెస్, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో రాష్ట్రం సాధించిన పురోగతిని క్రిస్ కూటర్ బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ప్రపంచంలోని ఫార్చ్యూన్500 కంపెనీల జీసీసీలు హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకుంటున్నాయని తెలిపారు. మూసీ నదీ తీరాన్ని అభివృద్ధి చేసి కొత్త ఆర్థిక వ్యవస్థను నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో సౌర విద్యుత్ విస్తరణ, హరిత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కెనడా సహకారం అందించాలని కోరారు. తెలంగాణను ప్రపంచస్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం వెల్లడించారు. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయన్నారు. కెనడాకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో మల్టీయూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నిర్వహించనున్న రెండో తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో పాల్గొనాలని కెనడా కంపెనీలు, పెట్టుబడిదారులు, విద్యా సంస్థలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కూటర్ ప్రశంసించారు. అభివృద్ధి కార్యక్రమాలకు కెనడా అన్ని విధాలా సహకరిస్తుందని హామీ ఇచ్చిన క్రిస్ కూటర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కెనడా పర్యటనకు ఆహ్వానించారు. రాబోయే నెలల్లో కెనడా వాణిజ్య ప్రతినిధి బృందం తెలంగాణకు వచ్చి ఇంధన రంగం, పట్టణాభివృద్ధి, రక్షణ, ఏరోస్పేస్ తదితర రంగాల్లో పెట్టుబడులు, భాగస్వామ్య అవకాశాలపై విస్తృతంగా చర్చిస్తుందని తెలిపారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి.అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ శశాంక, ఐటీ,ఈ అండ్ సీ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రిని కలిసిన అంతర్జాతీయ ప్రతినిధులు**

అలాగే పలువురు అంతర్జాతీయ ప్రతినిధులు సీఎం రేవంత్‌ను కలుసుకున్నారు. నిలి గిల్బర్ట్ (యూఎస్ఏ): బ్రూక్‌ఫీల్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ బోర్డు సలహాదారు, మహేష్ కొండూరు (యూఎస్ఏ), అమెరికా ప్రభుత్వ సలహాదారు (క్రిటికల్ మినరల్స్) మొమెంటం టెక్నాలజీస్ సీఈఓ, అమిత్ మెహ్రా (య□కే), ఆక్సన్ టెక్నాలజీస్ సీఈఓ దిలెక్, నార్వే మాజీ స్టేట్ సెక్రటరీ థామస్ ఫ్రోలిక్, దక్షిణాఫ్రికా పార్లమెంట్ సభ్యుడు సెంథిల్ తొండమాన్, సిలోన్ వర్కర్స్ కాంగ్రెస్ (సీడబ్ల్యూసీ) అధ్యక్షుడు (శ్రీలంక) తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# తాడిచెర్ల2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

మొదటిపేజీ తరువాయి

కాలరీస్‌కు తాడిచెర్ల2 బొగ్గు బ్లాక్‌ను తామే కొత్తగా కేటాయించామని, దానికి సంబంధించిన కొన్ని క్లియరెన్సులు ఇచ్చామని కేంద్ర పెద్దలు ప్రచారం చేసుకోవడంపై మండిపడ్డారు. వాస్తవాలను పూర్తిగా పక్కన పెట్టి, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వేరేలా చిత్రీకరించడం ఎంతమాత్రం సరి కాదని స్పష్టం చేశారు. తాడిచెర్ల2 బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 2013 లోనే సింగరేణి కాలరీస్‌కు అధికారికంగా కేటాయించిందని గుర్తుచేశారు. పైగా, గిరిజన ప్రాంతాలలో ఉండే బొగ్గు గనులను నిబంధనల ప్రకారం కేవలం ప్రభుత్వ కంపెనీలకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని, అలాంటప్పుడు ఇప్పుడు కొత్తగా రేదో అలాట్ చేసినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ 2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని భట్టి విక్రమార్క అన్నారు. మీడియాతో బుధవారం మాట్లాడుతూ 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని, ఎమ్ఎమ్‌బీఆర్ యాక్ట్ రాకముందే ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. కొట్లాడి లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని, ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి బ్లాక్ 3, కోయగూడెం బ్లాక్3కు టెండర్ వేశారన్నారు. బీఆర్ఎస్ బినామీలు ఆక్షన్‌లో పాల్గొని వాటిని దక్కించుకున్నారన్నారు. ఇన్నాళ్లూ సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ లీజుకు ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నష్టం జరిగిందని చెప్పారు. గోదావరి పరిసరాల్లోని కోల్ బ్లాక్స్ అన్నింటినీ సింగరేణికి కేటాయించాలని భట్టి డిమాండ్ చేశారు. తాడిచెర్ల2 బ్లాక్‌కు సంబంధించిన అసలు చరిత్రను మీడియా ముందుంచారు. 2021లోనే తాము మైనింగ్ లీజుకు సిద్ధమయ్యామని చెప్తూ సింగరేణి యాజమాన్యం కేంద్రానికి దరఖాస్తు చేసుకుందన్నారు. కానీ, ఆ మైనింగ్ లీజుకు ఆమోదం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నాన్చుతూ ఇప్పటివరకు ఫైళ్లను పెండింగ్‌లో పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కంపెనీకి లీజు ఇవ్వకుండా ఇలా ఆపడం సరి కాదని తానే స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చామన్నారు. 2024 మార్చిలో అప్పటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి ఈ బ్లాక్‌కు సంబంధించిన పూర్వపరాలన్నింటినీ వివరించామని తెలిపారు. తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం కూడా సమర్పించారని గుర్తు చేశారు. లీజు ఇవ్వకపోతే సింగరేణి తీవ్రంగా నష్టపోతుందనే వాస్తవాన్ని కేంద్రం ముందు ఉంచి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పోరాడి అనుమతులు తెచ్చుకుందని స్పష్టం చేశారు. అదంతా దాచేసి ఎప్పుడో ఉన్నదానికే తామే కేటాయించామని కేంద్రం ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ఎండగడుతూ 2022లో కోయగూడెంలోని బ్లాక్3 ని కేంద్రం వేలంలో పెట్టి నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని ఆరోపించారు. ఆ బ్లాక్ అప్పటి నుంచి ఇప్పటి వరకు కనీసం ఓపెన్ కూడా కాలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి నిజంగానే సింగరేణి సంస్థకు మేలు చేయాలనే చిత్తశుద్ధి ఉంటే కోయగూడెం బ్లాక్3తోపాటు సత్తుపల్లి బ్లాక్3 గనులను కూడా తక్షణమే సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని కనీసం వేలంలో కూడా పాల్గొననీయకుండా నష్టం చేసిందని మండిపడ్డారు.

# కాళేశ్వరంపై ఇంకెన్నాళ్లు కట్టుకథలు

మొదటిపేజీ తరువాయి

ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంలో నీరో చక్రవర్తిని మించిపోయి సర్కారు తమాషా చూస్తున్నదని మండిపడ్డారు. కేసీఆర్‌పై కక్షతో రైతన్నలకు శిక్ష వేయడం తగునా అని నిలదీశారు. ఎల్‌నినో పడగ విప్పుతుంటే..ముప్పు ముంచుకొస్తుంటే ఇంకా రాక్షస రాజకీయ క్రీడలు ఆడుతూ కూర్చుంటారా? ఇంకెన్నాళ్లు కాళేశ్వరం మీద దుష్ప్రచారాలు చేస్తూ కాలక్షేపం చేస్తారు? ముఖ్యమంత్రికి రైతు ముఖ్యమా? రాజకీయం ముఖ్యమా? అని మండిపడ్డారు. పగలు.. ప్రతీకారాలు ప్రతిపక్షం మీద తీర్చుకోండి, అన్నం పెట్టే రైతును మాత్రం ఆగం చేయకండి అని హితవు పలికారు. కాళేశ్వరంలో నిండుగా నీళ్లు పారుతున్నా పొలాలను ఎండబెతున్న కాంగ్రెస్ కర్కశ పాలన తీరును ప్రశ్నించండి అని రైతన్నలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎక్కడా చుక్కనీళ్లు లేని కాలంలోనూ కాళేశ్వరమే ప్రాణేశ్వరమై కాపాడుతుందని అర్థం చేసుకోవాలన్నారు. వానల్లేక ఎవుసం జరగక అన్నదాత అల్లాడుతుంటే ప్రభుత్వానికి పాపం అనిపించడం లేదా.. కాళేశ్వరం దగ్గర పరవళ్లు తొక్కుతున్న గోదావరి జలాలను ఎత్తిపోసి గోస తీర్చాలన్న సోయి కలగట్లేదా అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. లోటు వర్షపాతంతో నాట్లు పడట్లేదు.. విత్తనాలు వేయట్లేదు.. పంటలు సాగుచేసే పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వమేమో పట్టించుకోకుండా దున్నపోతు మీద వానపడ్డట్టే వ్యవహరిస్తున్నదని తెలిపారు. కన్నెపల్లి పంప్ హౌజ్ మోటర్లను నడిపించి కరవు రాకుండా కాపాడుకోవాలన్న బుద్ధి ఎందుకు లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

**తెలంగాణ సంపన్న రాష్ట్రం : ప్రపంచ బ్యాంక్ నివేదికపై కేటీఆర్ హర్షం**

తెలంగాణ ఎగువ మధ్యాదాయ స్థాయిని దాటిన సంపన్న రాష్ట్రమంటూ ప్రపంచబ్యాంకు నివేదికను వెల్లడించడంపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ దేశంలో ఈ హోదాను సాధించిన ఐదు అగ్ర రాష్ట్రాల్లో తెలంగాణ ఉండటం గర్వకారణమన్నారు. తెలంగాణ విఫల రాష్ట్రం కాలేదని.. సఫల సంపన్న రాష్ట్రమై సగర్వంగా నిలిచిందని పేర్కొన్నారు. 'తెలంగాణ ప్రజలు గర్వించే సందర్భం ఇది.. సాధించుకున్న స్వరాష్ట్రం సంపన్న రాష్ట్రంగా అవతరించింది అన్నారు. తమ చెమటను, నైపుణ్యాన్ని,మేధస్సును రంగరించి తెలంగాణను శిథిలాల నుంచి శిఖరాలకు చేర్చిన ప్రతి పౌరుడికీ శుభాభివందనలు.. తెలంగాణ వస్తే జాతి సంపద పెరిగింది.. జనం ఆదాయం అద్భుతంగా పెరిగింది.. కేసీఆర్ దార్శనిక పాలనలో ఆర్థిక వ్యవస్థ అద్వితీయంగా అభివృద్ధి చెందిందని జాతీయ నివేదికలే కాదు.. అంతర్జాతీయ సంస్థలు తేల్చిచెబుతున్నాయి.. దివాలా రాష్ట్రం అని దిక్కుమాలిన ప్రచారాలు చేసేవాళ్లకు ప్రపంచ బ్యాంకు తాజా నివేదికే సమాధానం అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# సింగరేణిని ఆదుకున్నది కేంద్రమే

మొదటిపేజీ తరువాయి

సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థకు కేంద్ర ప్రభుత్వం తాడిచర్ల2 బొగ్గు బ్లాక్‌ను కేటాయించడం పట్ల తెలంగాణ ప్రజల తరపున ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సుమారు 182 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలున్న ఈ బ్లాక్ ద్వారా సింగరేణి సంస్థకు రూ.64,000 కోట్లకుపైగా ఆదాయం సమకూరనుందని, అలాగే దాదాపు 1,200మంది నిరుద్యోగ యువతకు కొత్తగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. ఈ బ్లాక్ కేటాయింపుతో సింగరేణి అభివృద్ధితోపాటు, రాష్ట్ర భవిష్యత్తును కూడా కేంద్ర ప్రభుత్వం మరింత బలోపేతం చేసిందని కొనియాడారు.

**కాంగ్రెస్ క్రెడిట్ పాలిటిక్స్**

'తాడిచర్ల2' బ్లాక్‌ను తమ ప్రయత్నాల వల్లే సాధించుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవమని రామచందర్ రావు మండిపడ్డారు. గతంలో కేంద్రంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ బొగ్గు బ్లాకును సింగరేణికి ఎందుకు కేటాయించలేకపోయారో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా నాయకుల సమష్టి కృషితోపాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవ వల్ల మాత్రమే ఈ బ్లాక్ కేటాయింపు సాధ్యమైందని స్పష్టం చేశారు. గత బీఆరఎస్ ప్రభుత్వం సింగరేణిని తమ సొంత ప్రయోజనాల కోసం వాడుకోగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా సింగరేణి నిధులను ఫుట్‌బాల్ మ్యాచ్‌ల వంటి ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తూ సంస్థను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. మన్మోహన్ సింగ్ హయాంలో దేశవ్యాప్తంగా బొగ్గు కేటాయింపుల్లో పెద్ద ఎత్తున కోల్ స్కాం వెలుగు చూసిందని, కానీ ప్రధాని మోదీ నాయకత్వంలో బొగ్గు రంగంలో విప్లవాత్మక సంస్కరణలు, పారదర్శకతకు పెద్దపీట వేశారని కొనియాడారు. ఫలితంగానే నేడు కోల్ ఇండియా ద్వారా బొగ్గు ఉత్పత్తి సుమారు 70 శాతం పెరిగిందని, తద్వారా దేశానికి బొగ్గు రంగం నుండి దాదాపు రూ.2.5 లక్షల కోట్ల ఆదాయం సమకూరుతోందని వివరించారు.

**'సిట్' పరిధిని విస్తరించాలి**

రాష్ట్రంలో భూపరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్‌లో భారీగా ఫేక్ అకౌంట్లు సృష్టించారని, వాటిపై సమగ్ర దర్యాప్తు జరగాల్సిందేనని రామచందర్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే సుమారు రెండు వేల ఫేక్ అకౌంట్లు వెలుగుచూడటం తీవ్ర ఆందోళనకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 'ధరణి'పై విచారణ జరుపుతున్న 'సిట్' పరిధిని విస్తరించి 'భూభారతి'లో జరుగుతున్న విచ్చలవిడి అవకతవకలపైనా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. భూభారతి అవినీతిలో భాగస్వాములైన రాజకీయ నాయకులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ధరణి, భూభారతి పోర్టల్స్‌లో జరిగిన అక్రమాలు బయటపడతాయనే భయంతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కలిసి నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి, మేడిగడ్డ అంశాలను మళ్లీ తెరపైకి తెస్తూ డ్రామాలాడాలని చూస్తోందని, కాళేశ్వరాన్ని కాస్తా 'డ్రామేశ్వరం'గా మారుస్తున్నారని ఆయన విమర్శించారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో విచారణ జరిపించాలని మొట్టమొదట డిమాండ్ చేసింది బీజేపీయేనని గుర్తుచేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్, బీఆరఎస్‌లు తమ రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టాలని హితవు పలికారు. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల జీవితాలతో చౌకబారు రాజకీయాలు చేయొద్దని, అన్నదాతలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని రామచందర్ రావు ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

# ఉద్యమకారుల గుర్తింపే ప్రభుత్వ సంకల్పం

హైదరాబాద్, జూలై 8, సిరిన్యూస్

"రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రతి ఒక్క నిజమైన ఉద్యమకారుడిని గుర్తించి, గౌరవించడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పం. ఉద్యమకారుల త్యాగాలకు తగిన న్యాయం జరిగేలా కమిటీ తుది నివేదికను పారదర్శకంగా రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం" అని ఉన్నత స్థాయి కమిటీ చైర్మన్ కె. కేశవరావు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సచివాలయం ఎదురుగా ఉన్న తెలంగాణ అమరజ్యోతి ప్రాంగణంలో ఉన్నత స్థాయి కమిటీ సమావేశాలు కొనసాగుతున్నాయి. బుధవారం జేఎన్‌టీయూహెచ్, తెలంగాణ యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, తెలుగు విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థి జేఏసీ నాయకులు, మలిదశ ఉద్యమకారులు కమిటీతో సమావేశమయ్యారు.

కేశవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థి ఉద్యమకారులు, అధ్యాపక ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలు కమిటీకి వివరించారు. ఉద్యమకారుల గుర్తింపును రాజకీయ కోణంలో కాకుండా పారదర్శకంగా చేపట్టాలని కోరారు. కేవలం గుర్తింపు కార్డుల జారీతో సరిపెట్టకుండా, ఉద్యమ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు విద్య, వైద్యం, ఆర్థిక రంగాల్లో ప్రత్యేక సంక్షేమ చర్యలు అమలు చేసి శాశ్వత సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, మేధావుల నుంచి వచ్చిన ప్రతిపాదనలు ఎంతో విలువైనవని కేశవరావు పేర్కొన్నారు. ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన అన్ని సూచనలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ప్రొఫెసర్ ఎం. కోదండరాం, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి, వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థి జేఏసీ ప్రతినిధులు, పూర్వ ఉద్యమకారులు పా

# ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధిలో ముందడుగు

- రూ.12 కోట్లతో నాగర్‌కర్నూల్ నూతన
- బస్ స్టేషన్‌కు శంకుస్థాపన
- నాగర్‌కర్నూల్-వనపర్తి మధ్య
- ఆర్టీసీ సర్వీసుల ప్రారంభం
- ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల
- బాటలోకి తీసుకొచ్చాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

నాగర్‌కర్నూల్,జూలై 8, సిరిన్యూస్:

రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన ఆర్టీసీ బస్ స్టేషన్‌కు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మరో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం నాగర్‌కర్నూల్ నుంచి వనపర్తి వరకు కొత్తగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని కూడా మంత్రులు ప్రారంభించారు. అనంతరం ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, అక్కడి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో ఇప్పటివరకు 320 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి, సుమారు రూ.11,371 కోట్ల మేర ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడి, పలువురు ఆత్మహత్యలకు పాల్పడిన దురదృష్టకర పరిస్థితులను రాష్ట్రం చూసిందన్నారు. అయితే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం కేవలం మూడు రోజుల్లో కార్మికుల సమస్యలను పరిష్కరించిందని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. గత పదేళ్లలో ఒక్క కొత్త బస్సును కూడా కొనుగోలు చేయలేదని, ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ఆర్టీసీని ఆపరేషనల్ నష్టాల నుంచి లాభాల దిశగా తీసుకువచ్చామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా



పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని అమలు చేయడంతో పాటు బాండ్లు, డీఏలు విడుదల చేశామని, కారుణ్య నియామకాలు చేపట్టి కొత్త ఉద్యోగాల భర్తీ ప్రారంభించామని చెప్పారు. కొత్త బస్సుల కొనుగోలు కూడా కొనసాగుతోందన్నారు. గతంలో విధుల నుంచి తొలగించబడిన ఉద్యోగులను తిరిగి సేవల్లోకి తీసుకున్నామని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ఆర్టీసీ బస్సులు ప్రతిరోజూ సుమారు 30 లక్షల కిలోటర్లు ప్రయాణిస్తూ 65 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తున్నాయని మంత్రి వివరించారు. హైదరాబాద్ నగరంలో కొత్తగా 375 రూట్లలో బస్సులు నడుపుతూ ప్రతిరోజూ అదనంగా 7 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నామని, అవసరమున్న ప్రాంతాల్లో మరిన్ని సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తోందని, గతంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మహిళలకు చీరల పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారిని సాధికారత దిశగా నడిపిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ప్రజల ఆకాంక్షల కోసం రాజీనామా చేసి పోరాటం చేసిన రోజుల్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.

•రిలిడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు ట్రాఫిక్, రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మంత్రులు పిలుపునిచ్చారు. రవాణా శాఖ, పోలీసు శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు

# రెండున్నరేళ్ల పాలనలో 8 లక్షల ఇళ్ల మంజూరు

- రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి
- వనపర్తి, గద్వాల నియోజకవర్గాల్లో ప్రగతి పనులకు శ్రీకారం

**వనపర్తి/గద్వాల/హైదరాబాద్, సిరిన్యూస్ :**

రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో రూ.8.5లక్షల కోట్ల అప్పును ప్రజలపై మోపితే నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండున్నరేళ్లలో ఎనిమిది లక్షల ఇళ్లను మంజూరు చేసిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు 2.5లక్షల ఇళ్లు, 'క్యూర' పరిధిలో లక్ష ఇళ్లతో కలిపి మొత్తం ఎనిమిది లక్షల ఇళ్లను నిర్మిస్తోందని వివరించారు. వనపర్తి, గద్వాల జిల్లాల్లో సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి కృష్ణారెడ్డిలతో కలిసి తహసీల్దార్ కార్యాలయ భవనం, వెంకటేశ్వర ఆలయాలకు మంత్రి పొంగులేటి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్య అతిథి□గా మంత్రి పొంగులేటి దివంగత నేత రాజశేఖరరెడ్డి 77వ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా తాము ప్రజలను మోసపుచ్చకుండా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. రూపాయి లంచం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణ కార్యక్రమాలు సాగుతున్నాయని గుర్తు చేశారు. తొలి విడత మంజూరు చేసిన ఇళ్లలో ఇప్పటికే 1.35 లక్షల ఇళ్ల గృహప్రవేశాలు జరిగాయని మరో 1.25 లక్షల ఇళ్లు శ్లాబులను పూర్తి చేసుకోగా మిగిలిన ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని చెప్పారు. రెండో విడత ఇళ్ల మంజూరు ప్రతి నియోజకవర్గానికి 1500 ఇళ్లతోపాటు పూరి గుడిసెల స్థానే పక్కా ఇళ్ల కోసం 500 చొప్పున మంజూరు చేశామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాగుతున్న ప్రగతిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు రోడ్లపై పడి విషం చిమ్ముతున్నారని, మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈనెల 10 ఖమ్మం జిల్లాలో రైతులకు రూ.9300 కోట్ల విడుదలకు సంబంధించి కార్యక్రమం జరుగుతుందని, నాడు వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ మాటలకు భిన్నంగా నేడు రైతే రాజు అనే నినాదంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. వనపర్తిని దత్తత తీసుకుంటానని గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. ఇక్కడ ప్రెస్ క్లబ్‌కు భవనాన్ని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో సుమారు 32వేల పూరి గుడిసెలు ఉన్నట్లు గుర్తించామని, వనపర్తి నియోజకవర్గంలో ఒక్క గుడిసె లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకునే పేదలకు ఇసుక, మట్టి సేకరణ విషయంలో ఎలాంటి ఆటంకం కలిగించవద్దని పోలీసు, రెవెన్యూ, హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. సాదాబైనామాలకు సంబంధించి రైతు పొజిషన్‌లో ఉంటే వాటిని రెగ్యులరైజ్ చేయాలని, దీనికి సంబంధించి అవసరమైతే సీసీఎల్ఏ అనుమతి తీసుకోవాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు.

**ఎన్నికలు ఎప్పుడైనా వార్ వన్ సైడే**

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వార్ వన్ సైడేనని, మళ్ళీ అధికారంలోకి వచ్చేది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో జరిగిన అన్నిఎన్నికల్లో బీఆర్ఎస్ కి ప్రజలు బుద్ధి చెప్పడంతోపాటు, ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలు అందించారన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామంలో జరిగిన సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో సహచర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి వారికి ఆత్మీయ చిరు కానుకలను అందించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చే శారు. గద్వాల జిల్లా ప్రజలు చూపించిన అభిమానం మరువలేనిదన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా పేదలైతే అయితే చాలు ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. జూరాల, నెట్టంపాడు ముంపు భూ నిర్వాసితులకు కూడ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం. రెవెన్యూ శాఖ పరిధిలోని గద్వాల జిల్లా కావాల్సిన ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం.పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ప్రజాప్రభుత్వం అని మంత్రి తెలిపారు.

# కేంద్రంపై నెపం నెట్టడం తగదు

**న్యూఢిల్లీ, జూలై 8 , సిరిన్యూస్:**

తెలంగాణలో 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినా కానీ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దిల్లీలో విలేకరుల సమావేశంలో ఆరోపించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు విషయంలో సరైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా అన్ని రకాలుగా ఇబ్బందులు ఉన్నాయన్నారు. గన్నీ బ్యాగులు, గోడౌన్లు లేవు.. రైసు మిల్లుల వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో రైతులు తీవ్రంగా ఆందోళనలు వ్యక్తం చేస్తూ రోడ్లపైకి వచ్చారని తెలిపారు. బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉద్యమం చేసిన తర్వాత ప్రభుత్వంలో కదలిక వచ్చిందన్నారు. కేవలం ధాన్యాన్ని సేకరించడమే కాదు.. ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకు చేర్చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి అన్ని రకాల ఖర్చులకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రమే డబ్బులు చెల్లిస్తోందన్నారు. 202425 ఖరీఫ్‌లో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, ఎఫ్‌సీఐకు జమ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కనీసం 13 శాతం కూడా పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. 202425 రబీ సీజన్‌లో కూడా ఇదే పరిస్థితి ఉందని, 202526 ఖరీఫ్‌కు సంబంధించి 45 శాతం బియ్యం ఎఫ్‌సీఐకి చేరలేదని, 2526 రబీ సీజన్‌కు 90 శాతం బియ్యం పరిస్థితి ఇలాగే ఉందని వెల్లడించారు. గతంలో బీఆరఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే వ్యవహరించిందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టడమే తప్ప కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విషయంలో రాష్ట్రం శ్రద్ధ చూపించలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇలాగే వ్యవహరిస్తోందన్నారు. గత 12 ఏళ్లలో ధాన్యం కొనుగోలుకు నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌సీడీసీ) ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1.16 లక్షల కోట్లు రుణాలను అందజేసిందని, 202526లో ధాన్యం సేకరణ కోసం రూ.37 వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం ఎన్సీడీసీ ద్వారా అందజేసిందని, ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూ.22,700 కోట్లను మంజూరు చేసిందని వివరించారు. రాష్ట్ర రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఉదారంగా నిధులను అందజేస్తోందని తెలిపారు. కానీ, రైతుల సమస్యలపై దిల్లీలో ధర్నా చేయాలని కేటీఆర్ పిలుపునిస్తున్నారంటూ బీఆరఎస్, కాంగ్రెస్‌లు కలిసి ధర్నాకు వస్తే నిజాలేంటో మీకు తెలియజేస్తాం అన్నారు. గాలి మాటలు మాట్లాడటం బీఆరఎస్, కాంగ్రెస్‌లకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ రాష్ట్రాలకు నిధులు అందజేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ప్రభుత్వాలు వస్తాయి.. పోతాయి కానీ రైతుల ధాన్యం కొనుగోలు, గోడౌన్లకు సంబంధించి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని స్పష్టం చేశారు. రైస్ మిల్లుల్లో మిల్లింగ్ కోసం ఇలాంటి వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవాల్సిందిపోయి అనవసరమైన రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 'కాళేశ్వరం' క్రెడిట్ పాలిటిక్స్..!

మొదటిపేజీ తరువాయి




వెనుక బలమైన రాజకీయ వ్యూహాలు దాగి ఉన్నాయి. తెలంగాణ రాజకీయాలు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్టు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. వర్షాభావ పరిస్థితులు, సాగునీటి ఎద్దడి నేపథ్యంలో గోదావరి వరద జలాలను వాడుకోవడంలో ప్రభుత్వం విఫలమైందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్, గత పాలకుల పాపాల వల్లే ప్రాజెక్టులు కుంగిపోయాయంటూ అధికార కాంగ్రెస్ పరస్పరం చేసుకుంటున్న విమర్శలు రాష్ట్రంలో పొలిటికల్ హై టెన్షన్‌కు దారితీశాయి. గత కొన్ని రోజులుగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్వహణపై ఇరు పార్టీల మధ్య అంతర్గత యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యంత కీలకమైన బహిరంగ సవాల్ విసిరారు. "ప్రస్తుతం గోదావరిలో వస్తున్న వరద నీటిని ఎల్లంపల్లి, ఇతర రిజర్వాయర్లకు తరలించడంలో ప్రభుత్వం చేతకానితనాన్ని ప్రదర్శిస్తోంది. కేవలం మూడు నెలల పాటు ఇరిగేషన్ శాఖ బాధ్యతలను నాకు అప్పగించండి. పంపులు ఎలా నడపాలో, నీళ్లు ఎలా నింపాలో నేను చేసి చూపిస్తా.. ఒకవేళ నేను నీళ్లు నింపలేకపోతే నా శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటా.. మరి చేతకాకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా?" అంటూ హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.

**అసెంబ్లీలోనే తేల్చుకుందాం...**

హరీష్ రావు విసిరిన సవాల్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతే తీవ్రంగా స్పందించారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడానికి గల సాంకేతిక లోపాలపై పారిపోయేది లేదని స్పష్టం చేశారు. "ధైర్యముంటే ఉమ్మడి సభలో చర్చకు రావాలి. రాబోయే అసెంబ్లీ సమావేశాల వేదికగా కాళేశ్వరం ప్రాజెక్టుపై శ్వేతపత్రంతో సహా సుదీర్ఘ చర్చకు మేము సిద్ధం.. కేసీఆర్, హరీష్‌రావు సభకు వచ్చి సమాధానం చెప్పాలి.. రాష్ట్ర ప్రజల ముందే ఎవరి తప్పు ఏంటో తేల్చేస్తాం" అని సీఎం రేవంత్ రెడ్డి ఎదురుదాడికి దిగారు.

**ఇంజనీర్ల నివేదికలపై రచ్చ..**

**తెరపైకి ఎన్‌డీఎస్ఏ....**

ఈ రాజకీయ యుద్ధానికి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలు మరింత ఆజ్యం పోశాయి. మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు, తాత్కాలిక రక్షణ చర్యలపై ఇరు వర్గాలూ తమకు అనుకూలమైన కోణంలో వాదనలు వినిపిస్తున్నాయి. బ్యారేజీలు బలహీనపడ్డాయని కాంగ్రెస్ అంటుంటే, కావాలనే ప్రాజెక్టును నిర్వీర్యం చేసి కేసీఆర్‌కు చెడ్డపేరు తేవాలని చూస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ సాంకేతిక లీకేజీల అంశం కాస్తా ఇప్పుడు 'క్రెడిట్ వర్సెస్ బ్లేమ్' పాలిటిక్స్‌గా రూపాంతరం చెందింది. నాయకుల సవాళ్లు ఎలా ఉన్నా, క్షేత్రస్థాయిలో రైతులు మాత్రం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వర్షాలు సకాలంలో పడక, ఇటు ప్రాజెక్టుల నుంచి నీటిని లిఫ్ట్ చేయకపోవడంతో ఈసారి పంటల పరిస్థితి ఏంటనే ప్రశ్నార్థకం నెలకొంది. నీటిపారుదల శాఖ అధికారులు సైతం ఇటు ప్రభుత్వ ఆదేశాలు, అటు ప్రతిపక్షాల ఒత్తిళ్ల మధ్య నలిగిపోతున్నారు. ఎల్లంపల్లి, మిడ్ మానేరు వంటి కీలక జలాశయాల్లో నీటి నిల్వలను పెంచకపోతే రాబోయే రోజుల్లో తాగునీటి ఎద్దడి కూడా తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా రచ్చబండ.. హీటెక్కిన క్యాడర్..**

ఈ ఇద్దరు అగ్రనేతల సవాళ్లు, ప్రతిసవాళ్లతో తెలంగాణ వ్యాప్తంగా రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అటు కాంగ్రెస్ శ్రేణులు, ఇటు బీఆర్ఎస్ క్యాడర్ సామాజిక మాధ్యమాల్లో డిబేట్లతో హోరెత్తిస్తున్నారు. ఒకవైపు వర్షాలు లేక రైతాంగం ఆందోళన చెందుతుంటే, మరోవైపు ప్రాజెక్టుల నీటి నిర్వహణపై జరుగుతున్న ఈ హైడ్రామా రేపటి అసెంబ్లీ ముట్టడి లేదా సభ లోపల జరిగే చర్చల్లో ఎలాంటి ఊహించని మలుపులు తిరుగుతుందోనని యావత్ రాష్ట్రం ఆసక్తిగా గమనిస్తోంది.

# విద్యుత్ శాఖలో ప్రమాదాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి

**హైదరాబాద్, జూలై 8 (సిరి న్యూస్):**

టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో వరుసగా జరుగుతున్న విద్యుత్ ప్రమాదాలపై సీఎండీ జితేష్ వి. పాటిల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఎర్రగడ్డలోని సెంట్రల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లో క్షేత్రస్థాయి సిబ్బందితో నిర్వహించిన ప్రత్యేక ముఖాముఖిలో ఆయన పాల్గొన్నారు. సిబ్బంది ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రమాద రహిత పని వాతావరణాన్ని కల్పించేందుకు యాజమాన్యం కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో ఒక ఉద్యోగి ప్రాణం కోల్పోవడం అనేది కేవలం గణాంకం కాదని, అది ఒక కుటుంబానికి తీరని వేదన అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల నిర్లక్ష్యం వారి ప్రాణాలకే కాకుండా, వారి కుటుంబాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తుందని గుర్తు చేశారు. భద్రతపై కేవలం సమావేశాలు, ఉపన్యాసాలు నిర్వహించడం సరిపోదని, ప్రమాదాలకు దారితీసే మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారాలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సంస్థలో జరిగిన ప్రతి చిన్న ప్రమాదాన్ని లోతుగా విశ్లేషించాలని సీఎండీ కోరారు. ట్రీ ట్రిమ్మింగ్, ఫీడర్ నిర్వహణ, డీటీఆర్ నిర్వహణ, మీటర్ రీడింగ్, విద్యుత్ లైన్ల మరమ్మతులు, మోటార్ల ఆన్/ఆఫ్ కార్యకలాపాలను ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని తెలిపారు. నియర్ మిస్, నాన్‌ఫేటల్ మరియు ఫేటల్ ప్రమాదాలపై విభాగాల వారీగా సమగ్ర విశ్లేషణ చేసి, భవిష్యత్తులో అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యుత్ రంగంలో చిన్న పొరపాటు కూడా ప్రాణనష్టానికి దారితీస్తుందని హెచ్చరిస్తూ, హెల్మెట్, సేఫ్టీ హార్నెస్, ఇన్సులేటెడ్ గ్లౌజులు, సేఫ్టీ షూస్, ఎర్త్ రాడ్స్, వోల్టేజ్ టెస్టర్ల వంటి అత్యున్నత నాణ్యత కలిగిన పరికరాల వినియోగాన్ని తప్పనిసరి చేయాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి తన టూల్‌కిట్‌తో పాటు ఈ భద్రతా పరికరాలను వెంట తీసుకెళ్లాలని, పనుల సమయంలో వాటిని వినియోగించాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్‌లు, అసిస్టెంట్ లైన్‌మెన్‌లు, ఆర్టిజన్లు తమ వ్యక్తిగత అనుభవాలను, ఎదుర్కొంటున్న సాంకేతిక మరియు భద్రతా సమస్యలను సీఎండీ దృష్టికి తీసుకువచ్చారు. ఉద్యోగుల సూచనలను సానుకూలంగా పరిశీలించి, అమలుకు వీలైన వాటిని దశలవారీగా అమలు చేస్తామని సీఎండీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో విశేష సేవలందిస్తున్న సిబ్బందిని సీఎండీ ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్. నర్సింహులు, చీఫ్ ఇంజనీర్లు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# తాడిచెర్ల గని సింగరేణికే

**మంచిర్యాల, ప్రతినిధి జూలై 08( సిరి న్యూస్)**


VAMSI KRISHNA GADDAM
MEMBER OF PARLIAMENT
LOK SABHA

To
Shri G. Kishan Reddy Garu
Hon'ble Union Minister for Coal and Mines
Government of India
New Delhi

Subject: Request for Allocation of Tadicherla Coal Block-2 to SCCL in the Interest of Telangana

Respected Sir,

Yours sincerely,
Vamsi Krishna Gaddam

తెలంగాణకు కీలకమైన తాడిచెర్ల బొగ్గు గని 2ను సింగరేణి కాలరీస్ కంపెనీకి కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెద్దపల్లి ఎంపీ జి. వంశీకృష్ణ గడ్డం చేసిన నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఈ నిర్ణయం వెలువడింది. తాడిచెర్ల బొగ్గు గని 2ను తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణికి కేటాయించాలని కోరుతూ ఎంపీ వంశీకృష్ణ గడ్డం ఈ ఏడాది ఫిబ్రవరి 3న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి లేఖ రాశారు. అనంతరం పలుమార్లు కేంద్ర మంత్రిని కలిసి తెలంగాణ ప్రయోజనాల దృష్ట్యా ఈ గనిని సింగరేణికే అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. తాడిచెర్ల బొగ్గు గని 2 రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, బొగ్గు ఉత్పత్తి పెంపుకు, ఉత్తర తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి అత్యంత కీలకమని ఎంపీ తన లేఖలో వివరించారు. ఈ గనిని సింగరేణికి కేటాయిస్తే స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. సురక్షితమైన గనుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో సింగరేణికి ఉన్న అనుభవాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల బొగ్గు గని 2ను సింగరేణికి కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంపై తెలంగాణ వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ గడ్డం, తెలంగాణ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకున్న కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో సింగరేణి మరింత బలోపేతం కావడంతో పాటు ఉత్తర తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కొత్త ఊపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# టీసీ కావాలంటే కోరిక తీర్చాల్సిందే..!

**కొల్లాపూర్, జూలై 8 (సిరి న్యూస్):**

ఆడపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువు, తండ్రి వయసున్న వ్యక్తి కీచకుడిగా మారి అఘాయిత్యానికి ఒడిగట్టిన దారుణ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో కలకలం రేపింది. కొల్లాపూర్ పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ మార్క్ పోలోనియాస్ తన కోరిక తీరిస్తేనే టీసీ ఇస్తానని విద్యార్థినిని వేధించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. కాలేజీలో టీసీ కోసం దరఖాస్తు చేసుకున్న ఓ యువతికి, ప్రిన్సిపాల్ మార్క్ పోలోనియాస్ తన కోరిక తీర్చాలని వేధింపులకు గురిచేశాడు. ప్రిన్సిపాల్ తీరును ఎండగట్టాలని సంకల్పించిన ఆ విద్యార్థిని, మంగళవారం రాత్రి తన స్నేహితుడితో కలిసి ప్రిన్సిపాల్ రూమ్‌కు వెళ్లింది. అక్కడ ప్రిన్సిపాల్ ఆ యువతిపై అసభ్యంగా ప్రవర్తిస్తూ అఘాయిత్యానికి ప్రయత్నించాడు. గమనించిన యువతి స్నేహితుడు ఒక్కసారిగా ఆగ్రహంతో ప్రిన్సిపాల్‌పై దాడి చేసి, అతని ప్రైవేట్ పార్టును కొరికాడు. దీంతో భయపడిన ప్రిన్సిపాల్ నగ్నంగానే అక్కడి నుంచి పరుగులు తీశాడు.

**సోషల్ మీడియాలో వైరల్..**

ప్రిన్సిపాల్ అరాచకాలను మరో విద్యార్థి వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఘటనతో ఆగ్రహించిన విద్యార్థులు అదే రాత్రి ప్రిన్సిపాల్ ఇంటి ముందు ఆందోళనకు దిగారు. బుధవారం పాలమూరు యూనివర్సిటీ ముందు విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశాయి. వెంటనే సదరు కీచక ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని, అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వీసీకి ఫిర్యాదు చేశారు. చదువుకునే చోట ఇటువంటి ఘటనలు జరగడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాసంస్థల్లో ఆడపిల్లల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



# గద్వాల్ విద్యుత్ సర్కిల్ బదిలీల రద్దు!

**గద్వాల్, జూలై 8 (సిరి న్యూస్):**




గద్వాల్ విద్యుత్ సర్కిల్‌లో గత కొద్ది రోజులుగా చోటుచేసుకున్న బదిలీల గందరగోళంపై టీజీఎస్పీడీసీఎల్ యాజమాన్యం అత్యంత కఠినంగా స్పందించింది. ఇక్కడి అధికారుల తీరుపై టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ ఎస్ఈగా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి హయాంలో జరిగిన బదిలీల ప్రక్రియను పూర్తిగా రద్దు చేస్తూ యాజమాన్యం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. గద్వాల్ సర్కిల్‌లో బదిలీల విషయంలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో అప్పటి ఎస్ఈ తీసుకున్న నిర్ణయాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని అధికారులు తేల్చారు. ముఖ్యంగా, సర్కిల్‌లోని అన్ని ఆర్థిక మరియు పరిపాలనా వ్యవహారాలను తన గుప్పిట్లో ఉంచుకున్న అకౌంట్ విభాగాధిపతి తీరుపై విజిలెన్స్ విభాగం పూర్తి స్థాయి నివేదికను యాజమాన్యానికి సమర్పించినట్లు సమాచారం. ఈ నివేదిక ఆధారంగా సీజీఎం (హెచ్ఆర్) బిక్షపతి పెరుమాళ్ళ బదిలీలను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**వారం తర్వాత ఎస్ఈ పోస్టుకు ఇంచార్జి**

గద్వాల్ ఎస్ఈ బదిలీ అయ్యాక అక్కడ ఎవ్వరికి ఛార్జ్ ఇవ్వకపోవడాన్ని సిరి వెలుగులోకి తేకపోవడంతో, సిఈ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ మేరకు ఇంచార్జి ఎస్ఈ ఎమ్ఎంపి డిఈ నాగరాజును నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడ జరిగిన గందరగోళ పరిస్థితులపై పూర్తీ స్థాయిలో విచారణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్టు తెలిసింది.

**సిరి దినపత్రిక పోరాటానికి విజయం..**

గద్వాల్ విద్యుత్ సర్కిల్‌లో చోటుచేసుకున్న అక్రమ బదిలీలు, తద్వారా ఉద్యోగ సంఘాలు చేపట్టిన వరుస నిరసనలపై 'సిరి' దినపత్రిక క్షేత్రస్థాయిలో వార్తలను ప్రచురించింది. ఈ విషయాలను పత్రికా కథనాల ద్వారా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంతో, వెంటనే స్పందించిన ఉన్నతాధికారులు గందరగోళానికి తెరదించారు. తమ సమస్య పరిష్కారానికి సిరి దినపత్రిక కృషి ఎంతో ఉందని ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. అక్రమ బదిలీల రద్దుతో గద్వాల్ విద్యుత్ సర్కిల్‌లో నెలకొన్న అనిశ్చితి తొలగిందని, ఇకనై


Memo.CE(HRD&Trg)/GM(Adm)/AS(Estt)/PO(Estt-I)/264-01/1/2026,Dt. 07.07.2026

Sub: TGSPDCL – Estt. – E.S. – Alternate arrangement to the post of SE/Opn./Gadwal Circle – Orders – Issued.

Ref: Memo.No.CE(GRD&Trg)/GM(Adm)/AS(Estt)/PO(Estt-I)/240-D3/26-2,Dt.29.06.2026.

-:o0o:-

Consequent to Sri V. Srinivas Reddy, Superintending Engineer/Operation/Gadwal Circle has transferred and posted as Superintending Engineer/DPE/Corp.Office. Sri M. Nagaraju, (Emp.Id.No.1065768), Divisional Engineer/M&P and TRE/Gadwal in addition to his regular duties, is directed to Look after to the post of Superintending Engineer/Operation/Gadwal Circle, from date of assumption of charge until further orders.

2. Sri M. Nagaraju, Divisional Engineer/M&P and TRE/Gadwal is directed to assume charge accordingly.

JITESH V.PATIL, I.A.S.,
CHAIRMAN & MANAGING DIRECTOR

To
Sri M. Nagaraju, Divisional Engineer/M&P and TRE/Gadwal.
Copy to
The Chief Engineer/Operation/Rural Zone/TGSPDCL.
The Superintending Engineer/Operation/Gadwal Circle/TGSPDCL.
The Pay officer/Corporate Office/TGSPDCL/Hyderabad.
– for making necessary entries in the Service Book.
The Accounts Officer(Expr.)/Gadwal Circle/TGSPCL/Hyd.
Stock file.

//FORWARDED :: BY ORDER//

## ప్రజల హృదయాలను గెలిచిన నేత



**నర్సాపూర్ జూలై 8 (సిరి న్యూస్)**

మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా బుధవారం నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో ఉన్న వారి విగ్రహానికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన మహానేత అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేయడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాల్ చైర్మెన్ లక్ష్మి రాజు యాదవ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అశోక్, జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్, స్వాతి, నాయకులు రాధాకృష్ణ, మన్నే శ్రీనివాస్,మహేష్,చారి, దాడిగా నరేష్, లక్ష్మణ్ నాయక్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొనారు

## ప్రవారీ గోడ ధ్వంసంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



**వెల్దుర్తి,జులై 08, (సిరి న్యూస్):**

వెల్దుర్తి మండలం ఉప్పలింగాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రవారీ గోడ ధ్వంసం కావడంతో పాఠశాల విద్యార్థులకు తీవ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రధానోపాధ్యాయుడు , అలాగే విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కనే పాఠశాల ఉండడంతో విద్యార్థులు బయటకు రాగానే వచ్చే వాహనాల ద్వారా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉపాధ్యాయులు అంటున్నారు. అంతేకాక ప్రవరీ గోడతో పాటు సంబంధించిన ద్వారం కూడా పడి పోయినందున విద్యార్థులు గమనించకుండా రోడ్డుపైకి వెళితే వచ్చే వాహనాల ద్వారా ప్రమాదం ఎక్కువగా ఉంటుందని దీని దృష్టిలో పెట్టుకొని అధికారులు వెంటనే స్పందించి ఇట్టి ప్రహరీ గోడను పునర్నిర్మాణం చేయాలని గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, కోరుకుంటున్నారు.

## కట్టమైసమ్మ, బంగారు మైసమ్మ, గంగమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాకు

### కోలన్ హనుమంత్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జులై 7 సిరి న్యూస్**

మహోత్సవ.ఆహ్వాన పత్రిక అందజేసి ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా జీడిమెట్ల లో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న కట్టమైసమ్మ, బంగారు మైసమ్మ, గంగమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో 132 డివిజన్ మాజీ అధ్యక్షులు బెకు శ్రీనివాస్, విలేజ్ ఫిషరీస్ చైర్మన్ మైపాల్ రెడ్డి, బాలప్ప, చిల్కూరి మల్లేష్, మద్దూరి వీరేష్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సాయి నగర్ బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ కు .45 లక్షలు మంజూరు

### కోలన్ హన్మంత్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి జూలై 8 సిరి న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం రూ.45 లక్షలు మంజూరు చేసింది.ఈ సందర్భంగా బాచుపల్లి డబుల్ బెడ్రూమ్ కాలనీ కమిటీ స్థలంలో కోలన్ హన్మంత్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టారుఈ కార్యక్రమంలో డబుల్ బెడ్రూమ్ కాలనీ కమిటీ సభ్యులు, కాలనీ నివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాణాలతో చెలగాటమా?

- **కాలుష్యంతో కలిషితమౌతున్న గ్రామాలు.**
- **ఆ కంపెనీని మా ప్రాంతం నుంచి తొలగించాలి.**
- **అగర్వాల్ ఫౌండ్రీస్ విస్తరణను నిలిపివేయాలి.**
- **మా గ్రామాలలో కూరగాయలు కూడా పండుతలేవు.**
- **కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి,**
- **మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి..**



**మెదక్ జూలై, 08(సిరి న్యూస్)**

ప్రాణాలతో చెలగాటమాడుతున్న కంపెనీల విస్తరణను వెంటనే ఆపివే యాలని గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒంటేరు ప్రతాప్‌రెడ్డి,మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయిపల్లి, చెట్ల గౌరారం గ్రామాల పరిధిలో ఉన్న ఎం/ఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ విస్తరణను తక్షణమే నిలిపివేసి, ఆ కంపెనీని పూర్తిగా తమ ప్రాంతం నుంచి తొలగించాలని, గ్రామస్థుల ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ను కలసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ... అగర్వాల్ స్టీల్ కంపెనీ ఏర్పాటైనప్పటి నుంచి రంగాయిపల్లి, చెట్ల గౌరారం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కంపెనీ నుంచి వెలువడుతున్న గాలి, నీటి కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మ సమస్యలు, గుండె జబ్బులు, ఇతర అనారోగ్య సమస్యలు గ్రామాల్లో పెరుగుతున్నాయని పేర్కొన్నారు.కంపెనీ నుంచి విడుదల వుతున్న కాలుష్య జలాల వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యాయని, తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చిందన్నారు. కాలుష్యం ప్రభావంతో వ్యవసాయ భూములు దెబ్బతిని పంటల దిగుబడులు తగ్గిపోతున్నాయని, రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని వివరించారు. పశువులకు కూడా స్వచ్ఛమైన నీరు అందక ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం కంపెనీ విస్తరణకు అనుమతులు ఇస్తే రంగాయిపల్లి, చెట్ల గౌరారం గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల్లోని మరో నాలుగు గ్రామాల ప్రజలు కూడా తీవ్ర కాలుష్య ప్రభావానికి గురవుతారని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయాన్ని పణంగా పెట్టి పరిశ్రమ విస్తరణ చేపట్టడం ఏమాత్రం సమంజసం కాదన్నారు.కంపెనీ విస్తరణకు సంబంధించి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ (పబ్లిక్ హియరింగ్) పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించడం వల్ల గ్రామస్థులు స్వేచ్ఛగా తమ అభిప్రా యాలను వ్యక్తం చేయలేకపోయారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. భయాందో ళనల మధ్య జరిగిన ప్రజాభిప్రాయ సేకరణను చెల్లుబాటు అయ్యేదిగా పరిగణిం చరాదని స్పష్టం చేశారు.ఇప్పటికే కంపెనీ విస్తరణపై రెండుసార్లు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారని, ఆ రెండు సందర్భాల్లోనూ గ్రామస్థులందరూ ఏకగ్రీ వంగా కంపెనీ విస్తరణను వ్యతిరేకిస్తూ తమ అభ్యంతరాలను అధికారులకు తెలి యజేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ ప్రజల అభిప్రాయాన్ని పక్కనపెట్టి కంపెనీ విస్తరణకు అనుమతులు ఇవ్వడం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు.ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, రైతుల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కంపెనీ విస్తరణకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా తక్షణమే నిలిపివే యాలని, అవసరమైతే కంపెనీని పూర్తిగా ఆ ప్రాంతం నుంచి తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించ కపోతే గ్రామస్థులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడ తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,రంగాయపల్లి, చెట్ల గౌరారం గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేడే సంగారెడ్డిలో టీయూడబ్ల్యూజే (ఐజేయు)జర్నలిస్టుల మహాసభ!

- **ముఖ్య అతిథిగా హాజరవుతున్న మంత్రి రాజనర్సింహ**
- **పాల్గొంటున్న పలువురు ప్రముఖులు**

**సంగారెడ్డి: జులై 8 (సిరి న్యూస్)**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా మహాసభను గురువారం భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే పైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్తె లిపారు. ఈ మహాసభకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో పాటు ఎంపీలు రఘునందన్ రావు సురేష్ షెత్కార్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ టి జి ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో పాటు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఈ సమావేశానికి హాజరవుతున్నట్లు వివరించారు.రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ కూడా పాల్గొంటున్నారని చెప్పారు.ప్రతి జర్నలిస్టు సంక్షేమమే లక్ష్యంగా ఈ మహాసభను జరుపు తున్నట్లు వారు తెలిపారు. సంగారెడ్డి జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని, సంగారెడ్డి జర్నలిస్టులు పోరాట యోధులని అన్నారు. గతంలో జర్నలిస్టులను ఇబ్బంది పెట్టిన వారిపై నిరంతరం పోరాటం చేశామని చెప్పారు.అదే సమయంలో ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి తమ సంఘం పాటుపడిందని వెల్లడించారు.జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. చాలామంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇంకా రాలేదని, హెల్త్ కార్డు సమస్య ఇంకా పెండింగ్ లోనే ఉందని చెప్పారు. ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోయిందని అన్నారు. వీటన్నిటిపై తమ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. జర్న



# రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలి

- **భూభారతి చట్టం పై పూర్తి అవగాహన కలిగి వుండాలి**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జూలై, 08(సిరి న్యూస్)**

భూ భారతి చట్టంపై రెవెన్యూ అధికా రులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి రెవిన్యూ అధికారులకు భూ భారతి చట్టంపై శిక్షణ మరియు అవగాహన విధి నిర్వహణ బాధ్యతల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..భూ రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ,మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల గురించి , అవగాహన కల్గి ఉండాలని తెలిపారు.భూ భారతి చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి వివరించారు. పటం, ప్రాథమిక సమాచారం, నీరు, ఇసుక, ఇతర మైనింగ్ కార్యకలాపాలపై నియంత్రణతో పాటు,కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరియా , ఇతర దృవీకరణ పత్రాల మంజూరు కొరకు విచారణ నివేదిక లో క్రియాశీలంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.మ్యాప్ లు ఖచ్చితంగా విధి నిర్వహణలో వెంట ఉండాలని, సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు, అసాధారణ సంఘటనలు జరిగినప్పుడు స్థానికంగా ఉండాలని,ప్రా థమిక సమాచారం ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు.శిఖం భూములు, ప్రభుత్వ భూముల ఆక్రమణ జరగకుండా సందర్శించాలని తెలిపారు.ట్రైనర్ భూమి సునీల్ భూ భారతి చట్టంలో గురించి వివరించారు.తహ శీల్దార్లు, ఆర్ ఐ లు, సర్వేయర్లు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ల్యాండ్ సర్వే ఎ,డి కిషన్ ఆర్డీవోలు రమాదేవి, రామకృష్ణ ,బవయ్య, ట్రైనీ ఆర్డీవో మహమ్మద్ అహ్మద్ , తహశీల్దార్లు,ఆర్ ఐ లు , సర్వేయర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఫారాలు ఎలా నింపాలో తెలియక ఇబ్బంది పడుతున్న ఓటర్లు

- **సామాన్య-నిరక్షరాస్య ఓటర్లలో అయోమయం**

**పాపన్నపేట జూలై 8 (సిరి న్యూస్):**

ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్)లో భాగంగా పంపిణీ చేసిన ఎన్యుమరషన్ ఫారాలను నింపడం ఎలాగో తెలియక ఓటర్ లు తికమక పడుతున్నారు. ఓటరు జాబితాను పూర్తిగా పారదర్శకంగా ఉండే విధంగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం సవరణ చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారింది. ఓటర్ జాబితా సవరణ చేయడం కోసం రూపొందించిన వారంలో 2002 లో ఉన్న బంధుత్వం పేర్లతో పాటు ఇప్పుడున్న వారి పేర్లు వారితో పాటు ఉండే బంధుత్వానికి సంబంధించిన వివరాలు ఇవ్వడానికి బిఎల్ఓ లు సహకరించాలి. గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి వారికి ఫారం ఇచ్చి పూర్తిచేసి ఇవ్వాల్సిందిగా సూచించి వెళ్ళి పోతున్నారని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. ఏం నింపాలి? ఏం లా నింపాలి అనే విషయంపై పూర్తి విషయాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు అర్థం కాక తెలిసిన వారితో వారి పేరు వారి బంధుత్వాలకు సంబంధించిన వివరాలు చేసి సంతకం చేసి ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో బి ఎల్ ఓ అధికారులను అడగక ఇప్పటికే సామాజిక మాధ్యమాలలో వాటికి సంబంధించిన వీడియోలు రావడం, వాటిని చూసి నింపాలని సూచిస్తున్నారు. కానీ ఇప్పటికే కూడా గ్రామీణ ప్రాంతాలు స్మార్ట్ఫోన్ లేని ప్రజలు ఉన్నారు వారికి అర్థం కాకపోవడంతో తెలిసిన వారితో నింపి ఫారంను ఆఫీసర్లకు ఇస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఇప్పటికీ ఓటర్ జాబితాకు సంబంధించిన పూర్తి ఫారములు ఓటర్ యొక్క వ్యక్తులకు గ్రామీణ ప్రాంతాల్లో అందలేదు. సవరణ చేయకపోతే ఓటర్ జాబితా సవరణ చేయకపోతే ఓటర్ లిస్ట్ లో పేరు నుండి తొలగిస్తారని చెప్పడంతో అనేకమంది భయ పడుతున్నారు. ఇప్పటివరకు ఉన్న ఓట్లను ఒకే చోట ఉండే ఓటు ఉంటుందని పలు ప్రాంతాల్లో ఉండే ఓట్లు తీసివేయడం జరుగుతుందని అధికారులు చెప్పినప్పుడు వారికి అర్థం కాక ఇవి కూడా పోతాయేమో భయం వారిలో నెలకొంది. ఇప్పటికైనా అధికారులు ఇల్లుఇల్లు తిరిగి ఓటరులతో సమాచారం తీసుకొని ఫారాలు నింపేందుకు సహకరిం చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



ENUMERATION FORM

Name and contact No. of BLO (pre-printed)

Pre filled information

| Elector's Name, EPIC, Address (Pre-printed). | Serial No., Part No. & name, AC/PC Name, State (Pre-printed). | QR Code | Old Photo (Pre-printed) | Paste Current Photo |
|---|---|---|---|---|

Section 1 / Section 2

| Details of the Elector in the Electoral Roll of the last SIR | | | Details of the Relative, whose name is given in the previous column, in the last SIR | | |
|---|---|---|---|---|---|
| Elector Name: | | | Name: | | |
| EPIC No. (if available) | | | EPIC No. (if available) | | |
| Relative's Name: | | | Relative's Name: | | |
| Relationship: | | | Relationship: | | |
| District: | | | District: | | |
| State: | | | State: | | |
| AC Name: | | | AC Name: | | |
| AC Number | Part No. | Sr No. | AC Number | Part No. | Sr No. |
| | | | | | |

Section 3

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| Date of Birth (DD/MM/YYYY) | d | d | m | m | y | y | y | y |
| Aadhaar No. (Optional) | | | | | | | | |
| Mobile No. | | | | | | | | |
| Father's/Guardian's Name | | | | | | | | |
| Father's/Guardian's EPIC No. (if available) | | | | | | | | |
| Mother's Name | | | | | | | | |
| Mother's EPIC No. (if available) | | | | | | | | |
| Spouse's Name (if applicable) | | | | | | | | |
| Spouse's EPIC No. (if available) | | | | | | | | |

(i) The elector mentioned above, being myself/my family member, has not acquired the citizenship of any other country.
(ii) I am applying for inclusion in the Electoral Roll, and the name mentioned above, being myself/ my family member, is not included in any other Assembly Constituency/ Parliamentary Constituency.
(iii) I am aware that making the above statement or declaration in relation to this application which is false and which I know or believe to be false or do not believe to be true, is punishable under Section 31 of Representation of the People Act,1950 (43 of 1950) with imprisonment for a term which may extend to one year or with fine or with both.

Signature/Left Thumb Impression of Elector or Any Adult Family Member (mention relationship) with date

BLO's undertaking: I have verified the above details from the electoral roll(s) of the last SIR.

BLO's Signature

# టూరిజం సర్క్యూట్ గా మెదక్

- ఏడు కోట్ల రూపాయలతో ఏడుపాయలలో కాటేజిల నిర్మాణం.
- జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధిపరిచే దిశగా డిపీఆర్ రూపొందించాలి.
- రాష్ట్ర పర్యాటక శాఖ విడుదల చేసే నిధులతో మెదక్ టూరిజం సర్క్యూట్ కావడం తథ్యం.
- వడివడిగా అభివృద్ధి పనులు జరిగేలా పక్కా ప్రణాళిక.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జూలై, 08(సిరి న్యూస్)**

జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధిపరిచే దిశగా డి పీ ఆర్ రూపొందించాలని పర్యాటకులకు మెచ్చే టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేసే దిశగా ఒడి ఒడిగా అభివృద్ధి పనులు జరగాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర టూరిజం శాఖ,



జిల్లాలో వివిధ శాఖల అధికారులతో పర్యాటక అభివృద్ధి పనులపై సమీక్షించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ**

మెదక్ జిల్లాలో పురావస్తు సంపద పరిరక్షణ, పర్యాటక రంగ అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, అధికారతో సమీక్షించారు. పురావస్తు సంపద భద్రత, శాస్త్రీయ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి దేవాలయ అభివృద్ధికి ఇటీవల టూరిజం శాఖ ద్వారా మంజూరు చేసిన 07 కోట్ల రూపాయల వ్యయంతో కాటేజీల నిర్మాణం చేపట్టాల్సిన పనులపై టెంపుల్ మాస్టర్ ప్లాన్ అధికారులతో చర్చించి, సమగ్ర అభివృద్ధి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు.ఆలయ చారిత్రక, పర్యాటక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం మెదక్ ఖిలా, పోచారం డ్యామ్, బారాకమాన్, గోల్ బంగ్లా, మిగతా చారిత్రాత్మక ప్రదేశాలు ప్రస్తుతం చేపట్టాల్సిన అభివృద్ధి, పరిరక్షణ పనుల డిపిఆర్ రూపొందించి తద్వారా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పురావస్తు, పర్యాటక శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలోని చారిత్రక, వారసత్వ ప్రదేశాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.కిలాకోట అభివృద్ధికి 57 లక్షల రూపాయలు,అలాగే ఏడుపాయల టెంపుల్ కాటేజి నిర్మాణాలకు ఏడు కోట్ల రూపాయలతో పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించే విధంగా టూరిజం శాఖ, ఇతర శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమస్యలను నివృత్తి చేసుకుంటూ పర్యాటకులకు మెచ్చే విధంగా టూరిజం సర్క్యూట్ రూపొందించి రాష్ట్రంలోనే మెదక్ ను టూరిజం సర్క్యూట్ గా తయారుచేసి ముందు వరుసలో ఉంచేందుకు పటిష్ట ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్ ,తెలంగాణ టూరిజం ప్రతినిధులు రామకృష్ణ, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఈ. ఈ శ్రీశైలం, కన్సల్టెన్సీలు అమృత, జిల్లా అధికారులు డీఎఫ్ఓ జోజి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, ఏడుపాయల టెంపుల్ ఈవో వీరేశం, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సూరారం డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధికారులతో పాదయాత్ర



**మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి జూలై 8 సిరి న్యూస్**

బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనతోనే అభివృద్ధి సాధ్యమని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనను అభివృద్ధి భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి కాలనీ ని అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డీఈఈ అనురాగ్, వాటర్ వర్క్స్ డీజిఎం రవి నాయక్, మేనేజర్ రోహిణి, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి, కోల రవీందర్ ముదిరాజ్, సిద్ధిక్, కోల శ్రీకాంత్, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, యోగ మల్లేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**పాపన్నపేట్ జూలై 8 (సిరి న్యూస్):**

రామతీర్థం గ్రామానికి చెందిన బొక్కల గోపాల్ భార్య బొక్కల రాజేశ్వరి అనారోగ్యంతో మరణించడం జరిగింది. వెంటనే స్పందించి బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం పద్మాదేవేందర్రెడ్డి ఆదేశాల మేరకు తక్షణ సహాయం కింద ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థికంగా 5000 రూపాయలు మరియు 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామతీర్థం గ్రామ సర్పంచ్ సాయి రెడ్డి. మాజీ సర్పంచులు ఆంటోని బాబా గౌడ్ గుండు శంకరయ్య బి ఆర్ఎస్ మండల నాయకులు దండుల్లో సామెల్ వెంకట గాంధీ పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకల్లో





- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జూలై 7 సిరి న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ప్రగతి నగర్‌లోని వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చౌరస్తా వద్ద ప్రగతి నగర్ (276) డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన జయంతి కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూఈ సందర్భంగా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కేక్ కట్ చేసి ప్రజాసేవలను, సంక్షేమ పాలనను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

**హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, దివంగత మాజీ.**

ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని మాట్లాడారు రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు వితంతువులు బడుగు బలహీన వర్గాల ప్రజలు సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమమే ధ్యేయంగా అనేక ప్రజాహిత పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారువైఎస్సార్ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసిన వైఎస్సార్ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

### మోహన్ రెడ్డి.



**కొంపల్లి.జులై.08(సిరి న్యూస్).**

వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని కొంపల్లి 288 డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నూతనంగా కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులుగ ఎన్నికైన ఆదిరెడ్డి మోహన్ రెడ్డి.మాజీ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ గౌడ్.మాజీ సర్పంచ్,జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మి దేవేందర్.జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారం గోపాల్ రెడ్డిలు కలిసి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నపుడు పేద ప్రజల కోసం విద్యార్థుల కై ఫీజ్ రియంబర్స్ మెంట్ మరియు రైతుల కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు.రానున్న రోజుల్లో కూడా అయన ఆశయ సాధనలో ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి.ఉపేందర్ రెడ్డి.కావాలి గోపాల్ ముదిరాజ్ సీనియర్ నాయకులు దశరథ్ ముదిరాజ్.వెంకటేష్ గౌడ్.కాంగ్రెస్ పార్టీ కొంపల్లి ఫిషర్ మాన్ చెర్మన్ అంజి ముదిరాజ్.గోపాల్ రెడ్డి.అశోక్ రెడ్డి.ఖదీర్.ఇబ్రహీం.కృష్ణ.లోకేష్ రెడ్డి.నవీన్ ముదిరాజ్,రాజశేఖర్.మరియు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ఆర్ జయంతి ఉత్సవాలు

- నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**మేడ్చల్ మల్కాజ్గిరి సిరి న్యూస్ ప్రతినిధి జూలై 8**



వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ చౌరస్తాలో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిరుపేద కుటుంబలకు , రైతులకు అడుగు బలహీన వర్గాలకు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ,108 ఉచిత అంబులెన్స్ సేవలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేతగా వైయస్సార్ గా గుర్తింపు పొందారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీలు, డివిజన్ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ సభ్యులు, యువజన కాంగ్రెస్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ నివాళులు అర్పించారు..





## వైఎస్ సేవలు చిరస్మరణీయం

### బూరుగడ్డ పుష్ప నగేష్

**రామచంద్రపురం, జూలై 8 (సిరి న్యూస్):**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా రామచంద్రపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలోని ఆయన విగ్రహానికి రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బూరుగడ్డ పుష్పనగేష్ మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేసిన మహానేత అని అన్నారు. రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో వైఎస్ ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పుష్పాంజలి ఘటించారు.

# బడుల మూసివేతపై భగ్గుమన్న టీవీయూవీ

- **బడుల మూసివేతపై టీవీయూవీ ఆగ్రహం**
- **నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి హెచ్చరిక**

**మంచిర్యాల ప్రతినిధి జూలై 08 (సిరి న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయూవీ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. విద్యను పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు దూరం చేసే ఎలాంటి నిర్ణయాలనైనా ఉపసంహరించుకోవాలని హెచ్చరించింది. బెల్లంపల్లి మండల కేంద్రంలో టీవీయూవీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు, నిరుద్యోగుల పక్షమని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల మూసివేత దిశగా అడుగులు వేయడం ఆందోళనకరమని విమర్శించారు.రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 20 వేలకుపైగా ప్రభుత్వ పాఠశాలలను నాలుగు వేలకే పరిమితం చేసే ఆలోచన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. ఇది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల విద్యా హక్కును దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు.ప్రభుత్వం పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశంలో హరీష్, పవన్, వేణు తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.



# వైఎస్ ఆశయాలతోనే ప్రజాసేవ కొనసాగిస్తాం

**మాజీ కౌన్సిలర్ భరత్**

**రామచంద్రపురం, జూలై 8 (సిరి న్యూస్):**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా తెల్లాపూర్ డివిజన్‌లోని ఆయన విగ్రహానికి మాజీ కౌన్సిలర్ భరత్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన ప్రజా సంక్షేమానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన అమలు చేసిన పథకాలు ఇప్పటికీ ప్రజల మన్ననలు పొందుతున్నాయని పేర్కొన్నారు.ప్రజల కష్టాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం వైఎస్ నాయకత్వంలోని ప్రత్యేకత అని అన్నారు. ఆయన ఆశయాలు, సేవా స్ఫూర్తిని కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని భరత్ తెలిపారు.అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్సార్

- **మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కృష్ణారెడ్డి, చిట్టిబాబు**
- **జోగిపేటలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు**

**జోగిపేట, జూలై 08, (సిరి న్యూస్):**

జోగిపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీపీ కార్యాలయం ముందు ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల చిట్టి బాబులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించి, రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, నిరుపేద కుటుంబాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్ అని అన్నారు.ఆయన చూపిన ప్రజాసేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రామకృష్ణ, అరుణ్ కుమార్, శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి డిజి. వెంకటేశం, కో ఆప్షన్ సభ్యులు ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ లు ఎస్. సురేందర్ గౌడ్, ప్రదీప్ గౌడ్, అల్లే శ్రీకాంత్, దుర్గేష్, సునీల్ కుమార్, చందర్, నాయకులు గుర్రం కృష్ణ, యాదయ్య, షంషీర్ బేగ్, అలీ అబ్బాస్, అనిల్ , సందీప్, సంతోష్, నాగరాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగాల పేరిట ఘరానా మోసం..

- **రూపాయలు 8. 80 లక్షలు టోకరా**
- **పోలీసులకు బాధితుడి ఫిర్యాదు**

**శివంపేట జులై 8 (సిరి న్యూస్ )**




ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి రూ.8.80 లక్షల నగదు,ఒక హెచ్‌పీ ల్యాప్‌టాప్ తీసుకుని మోసం చేశారంటూ బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.శివంపేట మండల పరిధిలోనిభీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాకు చెందిన మాలోత్ సంతోష్ తండ్రి వసంతరావు సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు అందజేసిన ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం.గత మార్చి 2025లో తనకు పరిచయమైన చౌహాన్ సునీల్ హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ సంస్థలో మంచి జీతంతో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు.అదే హామీతో బీటెక్ చదువుతున్న నవీన్‌కు కూడా ఉద్యోగం కల్పిస్తానని చెప్పి ఇద్దరి నుంచి విడతల వారీగా నగదు,ఆన్‌లైన్ బదిలీల రూపంలో మొత్తం రూ.8.80 లక్షలు,ఒక హెచ్‌పీ ల్యాప్‌టాప్ తీసుకున్నట్లు పేర్కొన్నాడు.అయితే ఇప్పటి వరకు ఉద్యోగం కల్పించకపోగా,డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని ఫిర్యాదులో ఆరోపించాడు.అనంతరం సంబంధిత సంస్థ గురించి విచారించగా,అక్కడ సునీల్ అనే వ్యక్తి లేడని తెలిసిందని తెలిపాడు.తనను,నవీన్‌ను ఉద్యోగం పేరుతో మోసం చేసిన చౌహాన్ సునీల్ కంసారాసింగ్ నాయక్,అతని తండ్రి లక్ష్మాసింగ్ నాయక్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకొని,తమ నుంచి తీసుకున్న నగదు,ల్యాప్‌టాప్‌ను తిరిగి ఇప్పించాలని బాధితుడు పోలీసులను కోరాడు.ఈ మేరకు పోలీసులు ఫిర్యాదును స్వీకరించి విచారణ చేపట్టినట్లు సమాచారం.

# నేరాలపై మూడో కన్ను..!





- **నిఘా కెమెరాలే నేరాలపై మూడో కన్ను**
- **ప్రతి దుకాణానికి కెమెరా తప్పనిసరి: సీఐ రమేష్**

**మంచిర్యాల ప్రతినిధి జూలై 08 (సిరి న్యూస్)**

నేరాల నియంత్రణలో నిఘా కెమెరాలే మూడో కన్నుగా మారాలని, ప్రతి వ్యాపారి తమ దుకాణం వద్ద తప్పనిసరిగా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ పిలుపునిచ్చారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, వ్యాపారుల భద్రత లక్ష్యంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో బుధవారం వ్యాపారులు, దుకాణదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దుకాణాల వద్ద నిఘా కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు తగ్గడంతో పాటు నేరాలు జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించి కేసులను ఛేదించేందుకు కెమెరాల దృశ్యాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఒక కెమెరా దుకాణం లోపలి భాగాన్ని, మరొకటి రహదారిపై వెళ్లే వాహనాలు, వ్యక్తులు కనిపించేలా అమర్చాలని సూచించారు. సదస్సులో పోలీసు సిబ్బంది, స్థానిక వ్యాపారులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. పోలీసుల పిలుపునకు స్పందించిన వ్యాపారులు త్వరలోనే తమ దుకాణాల వద్ద నిఘా కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ఆలీ అబ్బాస్ జాతర





- **మంబాపూర్‌లో పండుగ వాతావరణం**
- **మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన శతాబ్దాల సంప్రదాయం**

**గుమ్మడిదల, జూలై 8(సిరి న్యూస్):**

గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఆలీ అబ్బాస్ జాతరను బుధవారం భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. గత కొన్ని వందల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ జాతర మొహర్రం అనంతరం ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. జాతరలో భాగంగా మంగళవారం రాత్రి గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి భక్తులు తమ మొక్కుబడులను తీర్చుకుంటూ పీర్లను ఊరేగింపుగా తీసుకొచ్చి గ్రామంలోని పెద్ద పీరుకు సమర్పించారు. డప్పు చప్పుళ్ల మధ్య గ్రామమంతా ఆధ్యాత్మిక, ఉత్సవ వాతావరణంతో కళకళలాడింది. బుధవారం తెల్లవారుజామున పెద్ద పీరు (సవారి)ని సంప్రదాయబద్ధంగా లేపడంతో జాతర వైభవం మరింత ఉట్టిపడింది. గ్రామ ప్రజలంతా కుటుంబ సభ్యులు, బంధు మిత్రులను ఆహ్వానించి ఉత్సవాల్లో పాల్గొనడంతో గ్రామం పండుగ శోభను సంతరించుకుంది. ఈ జాతర ప్రత్యేకత ఏమిటంటే, హిందూ–ముస్లిం భేదం లేకుండా గ్రామస్థులందరూ ఐక్యంగా పాల్గొని ఉత్సవాలను నిర్వహించడం. కులమతాలకు అతీతంగా భక్తులు మొక్కులు చెల్లించుకోవడం, పరస్పర సోదరభావంతో వేడుకల్లో పాల్గొనడం ఈ జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు నర్సాపూర్, శివంపేట, కొడిపల్లి, హత్నూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు జాతరకు తరలివచ్చి ఆలీ అబ్బాస్‌ను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులు, గ్రామ పెద్దలు, పోలీస్ లు ఏర్పాటూ చేశారు.

# ఆత్యాపత్య స్టేట్ సెలక్షన్‌లో నవ చైతన్య స్కూల్ హవా

- **ఆత్యాపత్యలో నలుగురు.. అథ్లెటిక్స్‌లో ముగ్గురు రాష్ట్రస్థాయికి ఎంపిక**
- **ఒకే పాఠశాల నుంచి ఏడుగురు స్టేట్ సెలక్షన్ సాధించి అరుదైన ఘనత**

**సిద్దిపేట జులై 08 (సిరి న్యూస్ )**



సిద్దిపేటలోని నవ చైతన్య స్కూల్ విద్యార్థులు మరోసారి క్రీడల్లో తమ ఆధిపత్యాన్ని చాటారు. ఆత్యాపత్య అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్–14 విభాగంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపికల్లో నవ చైతన్య స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ఆత్యాపత్యలో, ముగ్గురు విద్యార్థులు అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఒకే పాఠశాల నుంచి ఏకంగా ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం విశేషంగా నిలిచింది.విద్యార్థుల క్రమశిక్షణ, నిరంతర సాధన, ఉపాధ్యాయుల నాణ్యమైన శిక్షణ, పాఠశాల యాజమాన్యం అందిస్తున్న ప్రోత్సాహం ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆత్యాపత్య అసోసియేషన్ చైర్మన్ జంగిటి శ్రీనివాస్, అధ్యక్షుడు ఇప్ప నర్సింలు, కార్యదర్శి మహేష్, నవ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ దత్తురాజ్, పీఈటీ యాదగిరి ఘనంగా అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి అర్హత సాధించి నవ చైతన్య స్కూల్‌తో పాటు సిద్దిపేటకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని యాజమాన్యం ఆకాంక్షించింది.

# అక్రమ ఫ్యాక్టరీ సీజ్..

- సిరి కథనాలతో కదిలిన యంత్రాంగం..
- నివాసాల మధ్య అక్రమ ఫ్యాక్టరీ సీజ్..
- సంయుక్త తనిఖీలతో అధికారుల చర్య..
- నిబంధనల ఉల్లంఘనపై కఠిన హెచ్చరిక..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 8 ( సిరి న్యూస్ ):**

ఓల్డ్ బోయిన్‌పల్లి మణికంఠ కాలనీలో నివాసాల మధ్య కొనసాగుతున్న సీట్ కవర్లు, హెల్మెట్ల తయారీ ఫ్యాక్టరీపై చివరకు అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. సిరి న్యూస్ వరుస కథనాలు, కాలనీవాసుల ఫిర్యాదులు, ప్రజావాణిలో సమర్పించిన వినతిపత్రాలు, కమిషనర్ ఆదేశాల నేపథ్యంలో బుధవారం సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి ఫ్యాక్టరీని సీజ్ చేశారు. ఫ్యాక్టరీ ప్రధాన ద్వారానికి అధికారిక సీల్ వేసి ఉత్పత్తి కార్యకలాపాలను నిలిపివేశారు. జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం, అగ్నిమాపక శాఖ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమల శాఖకు చెందిన అధికారులు ఫ్యాక్టరీలో భవన వినియోగం, అనుమతులు, అగ్ని భద్రతా ప్రమాణాలు, రసాయనాల నిల్వ, కాలుష్య నియంత్రణ నిబంధనలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాథమిక తనిఖీల్లో పలు అంశాలపై వివరణ అవసరమని భావించి తక్షణ సీజ్ చర్యలు చేపట్టినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. గత కొన్ని రోజులుగా నివాసాల మధ్య నిప్పుకుప్ప.. మౌన దీక్షలో వ్యవస్థ..!? రాజకీయ అండ.. చట్టాన్నే లెక్కచేయని యజమాని ప్రజావాణి ఆదేశాలు చెత్తబుట్టలో" అనే శీర్షికలతో సిరి న్యూస్ ప్రచురించిన వరుస కథనాలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి. దీంతో ఉన్నతాధికారులు స్పందించి సంయుక్త తనిఖీలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది..




## అధికారుల వివరణ..

సంబంధిత శాఖల అధికారులు మాట్లాడుతూ, కాలనీవాసుల నుంచి అందిన ఫిర్యాదులు, ప్రజావాణిలో వచ్చిన వినతులు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంయుక్త తనిఖీలు నిర్వహించాం. ప్రాథమిక పరిశీలనలో పరిశీలించాల్సిన పలు అంశాలు గుర్తించడంతో ఫ్యాక్టరీని తాత్కాలికంగా సీజ్ చేశాం. పూర్తి స్థాయి నివేదిక సిద్ధమైన తర్వాత చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటాం. అవసరమైన అనుమతులు, భద్రతా ప్రమాణాలు, సంబంధిత శాఖల క్లియరెన్స్‌లన్నింటినీ పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటాం అని తెలిపారు. మరో అధికారి మాట్లాడుతూ, ప్రజల ప్రాణ భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. నివాస ప్రాంతాల్లో ప్రమాదకర కార్యకలాపాలు నిర్వహించే సంస్థలు అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ఇతర శాఖల నివేదికల ఆధారంగా మరిన్ని చర్యలు కూడా ఉంటాయి అని స్పష్టం చేశారు..

## కాలనీవాసుల్లో హర్షం..

చాలా రోజులుగా అధికారుల చుట్టూ తిరిగినా స్పందన రాకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన కాలనీవాసులు, చివరకు ఫ్యాక్టరీ సీజ్ కావడంతో హర్షం వ్యక్తం చేశారు. అయితే సీజ్‌తోనే వ్యవహారం ముగిసిపోకూడదని, అక్రమాలకు బాధ్యులైన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

## సిరి కథనాలకే స్పందన..

ఈ వ్యవహారాన్ని మొదటి నుంచి ప్రజల దృష్టికి తీసుకువచ్చిన సిరి న్యూస్ వరుస కథనాల తర్వాత అధికార యంత్రాంగం స్పందించి ఫ్యాక్టరీని సీజ్ చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే అక్రమ కార్యకలాపాలపై ఇకపై కూడా నిరంతరంగా కథనాలు ప్రచురిస్తామని సిరి న్యూస్ స్పష్టం చేస్తోంది..


సిరి

నివాసాల మధ్య ఫ్యాక్టరీ..ఎవరి ఆశీస్సులు.?

- ఫ్యాక్టరీపై బోయిన్‌పల్లిలో భగ్గుమన్న ఆగ్రహం..
- నివాసాల మధ్య ఫ్యాక్టరీ.. రగులుతున్న రగడ..
- ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది.?
- ప్రజావాణి ఫిర్యాదు..కదలని యంత్రాంగం..
- కమిషనర్ మాటకు విలువ లేదా.?
- చర్యలు లేకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు సిద్ధం..

బోయిన్ పల్లి, జూన్ 22 (సిరి న్యూస్)

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ మణికంఠ కాలనీలో నివాసాల మధ్య కొనసాగుతున్న సీట్ కవర్లు, హెల్మెట్ల తయారీ యూనిట్ వ్యవహారం రోజురోజుకు మరింత వివాదాస్పదంగా మారుతోంది. ప్రజల భద్రతకు ముప్పుగా మారిందని స్థానికులు వరుసగా ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ, ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు కనిపించక పోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. మొదట సర్కిల్-3 డిప్యూటీ కమిషనర్‌కు, అనంతరం ప్రజావాణిలో నేరుగా మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు కాలనీవాసులు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు సమర్పించారు. ఫిర్యాదును పరిశీలించిన కమిషనర్ వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే వారం రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. కమిషనర్ ఆదేశాలు ఇచ్చినా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఏమిటి, ఇది అధికారుల నిర్లక్ష్యమా.? లేక కమిషనర్ ఆదేశాలనే ధిక్కరిస్తున్నారా.? అంటూ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశంపై అధికార యంత్రాంగం స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంటున్నారు.నివాసాల మధ్య భారీ యంత్రాలు, ముడి పదార్థాలు, విద్యుత్ పరికరాలతో తయారీ కార్యకలాపాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు పూర్తిగా సంబంధిత అధికారులు, మున్సిపల్ యంత్రాంగమే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత విచారణలు, హామీలు ఇచ్చే బదులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, యూనిట్‌కు సంబంధించిన అన్ని అనుమతులు, అగ్నిమాపక భద్రత, కాలుష్య నియంత్రణ, భవన వినియోగ నిబంధనలను పరిశీలించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. లేనిపక్షంలో త్వరలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని కాలనీవాసులు హెచ్చరించారు.ప్రస్తుతం నివాసాల మధ్య ఫ్యాక్టరీకి అండ ఎవరు.? అనే ప్రశ్న ఓల్డ్ బోయిన్‌పల్లిలో హాట్ టాపిక్‌గా మారగా, అధికారుల తదుపరి చర్యలపై స్థానిక ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు..

CORE URBAN REGION ECONOMY (CURE)

23 Jun 2026 - Page 7

# హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పై మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలు కు.లేదు

- బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి...

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి జూలై 8**

కొబ్బరి కాయలు కొట్టినంత మాత్రానా ప్రజలు కాంగ్రెస్ నాయకులను నమ్మే పరిస్థితి లేరు కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దూలపల్లి–జీడిమెట్ల ఇండస్ట్రియల్ రోడ్డుకు కొబ్బరి కాయలు కొట్టిన సందర్భంగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్, శ్రీ కేపీ వివేకానంద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

**ఈ సందర్బంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటైన తర్వాత ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రత్యేక చొరవతో, వారు చేసిన కృషి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఇతర ప్రధాన రోడ్లతో పాటు దూలపల్లి–జీడిమెట్ల ఇండస్ట్రియల్ రోడ్డు మంజూరు అయ్యింది. ఎమ్మెల్యే చూపిన చొరవతోనే దూలపల్లి రోడ్డు ముమ్మాటికీ ఎమ్మెల్యే కృషిఫలితమే. అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ నాయకుల మాటలు అవగాహన రాహిత్యానికి నిదర్శనం.బీఆర్ఎస్.ప్రభుత్వం.హయాంలో.ప్రారంభమైన అభివృద్ధి పనులను ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు కొబ్బరి కాయలు కొట్టి తమ ఘనతగా చెప్పుకోవడం ప్రజలను





మోసం చేయడమేనని విమర్శించారు. ప్రజల చేత మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకోబడిన వివేకానంద్ ని విమర్శించే ముందు శ్రీశైలం గౌడ్ తన రాజకీయ చరిత్రను చూసుకోవాలని హితవు పలికారు.. కుత్బుల్లాపూర్ ప్రజలు కేపీ.వివేకానంద్ గారిని వరుసగా మూడు సార్లు భారీ మెజారిటీతో గెలిపించి ఎమ్మెల్యేగా నిలబెట్టారని, నియోజకవర్గ ప్రజలు శ్రీశైలం గౌడ్‌ను వరుసగా మూడు ఎన్నికల్లో తిరస్కరించి ప్రజల తీర్పును అవమానించేలా మాట్లాడడం ప్రజాస్వామ్యాన్ని అవమానించినట్టేనని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై సమాధానం చెప్పలేక ప్రతిపక్షంపై విమర్శలకు దిగుతోందని సురేష్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేతకాక రాష్ట్ర ప్రజలకు మౌలిక వసతులను కల్పించడంలో పూర్తిగా విఫలమైందనీ, ప్రజలకు మౌలిక వసతుల కల్పన అస్తవ్యస్తంగా ఉందని, తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, దోమల నివారణ ఫాగింగ్ సక్రమంగా జరగక ప్రజలు డెంగ్యూ, వైరల్ జ్వరాల భయంతో జీవిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయలేకపోయిన కాంగ్రెస్ నాయకులు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పై అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. విమర్శలు చేసే ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి పనులు, పరిపాలనా వైఫల్యాలపై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్. మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, చింతల దేవేందర్, రవీందర్ యాదవ్, బూర్గుబావి సత్యనారాయణ, గంగయోల వెంకటేష్, డప్పు కిరణ్, పోలే శ్రీకాంత్, మహేష్, రాజు, రఘు, బాలాజీ, నరేష్, పెంటయ్య, సుదర్శన్, గుబ్బల లక్ష్మీ నారాయణ, కోల శ్రీకాంత్ ముదిరాజ్, మహమ్మద్ ఇస్మాయిల్, దుర్గా రావు, విక్రమ్, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 24 లోపు సర్ ఫారం నింపాలి

- బీఆర్ఎస్ అధ్యక్షుడు కీర్తి వెంకట్రావు

**సూర్యాపేట ప్రతినిధి, జూలై 8 (సిరిన్యూస్):**

పెన్ పహాడ్ మండలం లోని చీదేళ్ల గ్రామ ప్రజలకు విజ్ఞప్తి తో తెలుపునది 2026 సమగ్ర ఓటర్ సవరణ (ఎస్.ఐ.ఆర్) కు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారం లు మీ మీ వార్డులకు సంబంధించి బి ఎల్ ఓ లు ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగింది. మీరు, మీతోపాటు మీ కుటుంబానికి సంబంధించిన వాళ్లు ఉద్యోగ పరంగా, విద్యాపరంగా, వ్యాపారపరంగా మరే ఇతర పనుల్లో వేరు వేరు ఊర్లలలో,పట్టణాలలో ఉన్నట్లయితే వారిని వెంటనే పిలిపించి ఎన్యూమరేషన్ ఫారంలు నింపగలరు. ఈనెల 24వ తేదీ లోపే ఇట్టి ఫారం లను మీ బి ఎల్ ఓ లకు లేదా బి ఎల్ ఏ లకు ఇవ్వగలరు.మీరు ఏమాత్రం ఆలస్యం చేసిన మీ ఓటును కోల్పోతారు.దయచేసి ఓటర్ మహాశయులు అందరూ చీదేళ్ళ గ్రామం లోని 5,6,7,8 వార్డుల ఇన్చార్జిలు లకుమల్ల




కృష్ణ (డీలర్ మరియు బి ఎల్ ఓ), బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిఆర్ఎస్ (బి ఎల్ ఏ) కీర్తి వెంకట్రావు, మునగలేటి సైదులు (బి ఎల్ ఏ), తండా ప్రవీణ్ (బి ఎల్ ఏ) మొదలుగు వారు బూత్ లెవెల్ ఆఫీసర్లకు మరియు బూత్ లెవెల్ ఏజెంట్లకు గ్రామ ప్రజలు సహకరించగలరని కోరడం జరిగింది.

# స్పష్టత, ఆత్మవిశ్వాసమే విజయానికి కీలకం

- డాక్టర్ రోజీనా మాథ్యూ..
- ప్రాంగణ నియామకాల కోసం విద్యార్థులకు గీతం టీఎంసీజీ శిక్షణ

**పటాన్చెరు, జూలై 8 (సిరి న్యూస్):**

హెచ్ఆర్ ఇంటర్వ్యూలో విజయం సాధించాలంటే పరిపూర్ణమైన సమాధానాలు ఇవ్వడం కంటే స్పష్టత, ఆత్మవిశ్వాసం, లక్ష్యంతో స్పందించడమే ముఖ్యమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం టీఎంసీజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ పేర్కొన్నారు.2027 బ్యాచ్ విద్యార్థుల కోసం బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ కెరీర్ సన్నద్ధత కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, మంచి రెస్యూమే ఇంటర్వ్యూకు అవకాశం కల్పించినప్పటికీ, తుది ఉద్యోగ ఆఫర్‌ను నిర్ణయించేది హెచ్ఆర్ ఇంటర్వ్యూనేనని తెలిపారు.స్వీయ పరిచయం, ఆత్మవిశ్వాసంతో మాట్లాడే తీరు, సంభాషణా



నైపుణ్యాలు, సరైన వైఖరి ఉద్యోగం సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. విద్యార్థులు సహజంగా, స్పష్టంగా తమ ఆలోచనలను వ్యక్తీకరిస్తూ ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

## టీఎస్‌యూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్..

**పటాన్‌చెరు, జూలై 8 (సిరి న్యూస్):**



సంగారెడ్డి పట్టణంలోని టీఎన్‌జీవో భవన్‌లో నేడు నిర్వహించనున్న టీఎస్‌యూడబ్ల్యూజే జిల్లా మహాసభకు జిల్లాలోని జర్నలిస్టులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీఎస్‌యూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తోందన్నారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘం బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి బలమైన ఆయుధమని పేర్కొన్నారు.జిల్లా మహాసభలో జర్నలిస్టుల సంక్షేమం, సంఘం బలోపేతం, భవిష్యత్ కార్యాచరణతో పాటు పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఎస్ఐఆర్ ఫారాల ప్రక్రియను పరిశీలించిన ఎంఆర్‌వో



**మునిపల్లి, జూలై 8 (సిరి న్యూస్):**

మునిపల్లి మండలం మొగ్దంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ (SIR) ఎన్యుమరేషన్ ఫారాలను నింపి బీఎల్‌ఓకు అప్పగించారు. కార్యక్రమాన్ని మండల ఎంఆర్‌వో, ఆర్ఐ పరిశీలించి బీఎల్‌ఓలు ఫారాలను నిబంధనల ప్రకారం పూర్తి చేసి సకాలంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.ఫారాల నింపే విధానం, నమోదు చేయాల్సిన వివరాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ రాజు, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, గ్రామ సర్పంచ్ సరళ, బిఎల్ఓ సరళ, బి ఎల్ ఎ ఎంపల్లి శ్రీనివాస్, నాగశెట్టి, ఈశ్వరయ్య, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# సత్ప్రవర్తన తోటే ప్రాథమిక విద్య మంచి అలవాట్లు విద్యార్థులు అలవర్చుకోవాలి

- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్
- కుత్బుల్లాపూర్ ప్రతినిధి



**జులై 8 సిరి న్యూస్**

129 – సూరారం డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలోని "ఆన్ టైం స్కూల్" లో మొక్కల పెంపకం, పచ్చదనంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రాథమిక విద్య స్థాయి నుంచి విద్యార్థులు మొక్కల పెంపకం పట్ల ఆసక్తిని కలిగి ఉండాలని, మొక్కల పెంపకం ద్వారానే వాతావరణ సమతుల్యత చేకూరుతుందని అన్నారు. మొక్కల పెంపకం ద్వారా పొందే లాభాలు, మొక్కల నాటడంలోని ఆవశ్యకతపై పాఠశాల యాజమాన్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉదయ్ కిరణ్, ప్రిన్సిపల్ పద్మ కుమారి, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కోలా శ్రీకాంత్, సిద్ధిక్, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, యోగ మల్లేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.






# సెప్టెంబరులో 'ఓజీ 2' సందడి

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఓజీ 2' చిత్రంపై సంగీత దర్శకుడు ఎస్. థమన్ ఆసక్తికరమైన సంకేతం ఇచ్చారు. దర్శకుడు సుజీత్ తెరకెక్కించనున్న ఈ సీక్వెల్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, థమన్ చేసిన వ్యాఖ్యలు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపాయి. గత ఏడాది దసరా సందర్భంగా విడుదలైన 'ఓజీ' గ్యాంగ్‌స్టర్ యాక్షన్ చిత్రంగా ఘన విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ సినీ జీవితంలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఈ విజయంతోనే చిత్రబృందం 'ఓజీ 2'ను అధికారికంగా ప్రకటించింది. ఇటీవల పవన్ కళ్యాణ్ సామాజిక మాధ్యమాల వేదికగా 'ఓజీ' విశ్వాన్ని మరింత విస్తరించనున్నట్లు వెల్లడించారు. దర్శకుడు సుజీత్‌తో మరోసారి కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలు కొనసాగుతున్నాయని నిర్మాణ సంస్థ కూడా స్పష్టం చేసింది. దీంతో సీక్వెల్ ఎప్పుడు ప్రారంభమవుతుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా హైదరాబాద్‌లో జరిగిన 'హృదయం మురళి' సినిమా విడుదలకు ముందు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న థమన్‌ను అభిమానులు "ఓజీ... ఓజీ..." అంటూ నినాదాలతో పలకరించారు. దీనికి స్పందించిన ఆయన "సెప్టెంబరులో కలుద్దాం" అని ఒక్క మాట చెప్పడంతో అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. థమన్ వ్యాఖ్యల నేపథ్యంలో సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా 'ఓజీ 2' తొలి చూపు, ప్రచార వీడియో, శీర్షిక ప్రకటన లేదా మరో ప్రత్యేక సమాచారం విడుదలయ్యే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ థమన్ వ్యాఖ్యలతో 'ఓజీ 2'పై అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి.

# అప్పుడు మహేశ్‌బాబు స్టార్‌డమ్ గురించి తెలియదు

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుకి ఉన్న క్రేజ్ ఎలాంటిదో బాలీవుడ్ స్టార్ బ్యూటీ కృతి సనన్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన సైకలాజికల్ థ్రిల్లర్ ' నేనొక్కడినే' (2014) సినిమాతోనే కృతి సనన్ వెండితెరకు పరిచయమైన సంగతి తెలిసిందే. ఈ డెబ్యూ మూవీ జ్ఞాపకాలను పంచుకుంటూ, సినిమా ఒప్పుకునే సమయానికి తనకు తెలుగు సినిమాలపై గానీ, మహేష్ బాబు రేంజ్ ఏంటో గానీ పెద్దగా అవగాహన లేదని ఆమె చెప్పారు. తాను హిందీ సినిమాలు చూస్తూ పెరగడం వల్ల మొదట్లో మహేష్ బాబుని కలిసినప్పుడు ఒక నార్మల్ సీనియర్ నటుడిలా చాలా క్యాజువల్‌గా కలిశానని, ఆయనకున్న క్రేజ్ ఏంటో తనకు అప్పుడు తెలియదని అన్నారు. కానీ, ఎప్పుడైతే తాను '1: నేనొక్కడినే' షూటింగ్ సెట్స్‌లోకి అడుగుపెట్టానో, ఆ తర్వాత జరిగిన భారీ ఆడియో లాంచ్ ఈవెంట్‌ను కళ్లారా చూశానో? అప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు రేంజ్, ఆయనకున్న స్టార్‌డమ్, అబిమానుల్లో ఉన్న విపరీతమైన క్రేజ్ ఏంటో తనకు పూర్తిగా అర్థమైందని కృతి సనన్ వివరించారు. నటనలో ఎలాంటి ముందస్తు శిక్షణ లేకపోయినా డైరెక్టర్ సుకుమార్ తనను నమ్మి ఈ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ ఇచ్చారని, షూటింగ్ లోకేషన్స్ కి వచ్చే జనాల్ని, ముఖ్యంగా థియేటర్లలో జరిగిన ఆడియో ఫంక్షన్‌కు వచ్చిన ఊహించని రద్దీని చూసి తాను షాక్ అయ్యానని ఈ బాలీవుడ్ భామ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 2014 జనవరిలో విడుదలైన ఈ సినిమా పరాజయం పాలవ్వగా.. ప్రస్తుతం బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా దూసుకుపోతున్న కృతి సనన్, తన కెరీర్ టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో ప్రారంభం కావడం ఎప్పటికీ స్పెషల్ అని సంతోషం వ్యక్తం చేశారు.



# 'రాకా'లో అవకాశం కోల్పోయిన ప్రీతీ



స్టార్ హీరో అల్లు అర్జున్, బాలీవుడ్ నటి దీపికా పదుకోణె జంటగా దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం లిలి'రాకా'లిలిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అత్యాధునిక సాంకేతికత, భారీ నిర్మాణ వ్యయంతో రూపొందుతున్న ఈ చిత్రం గురించి వస్తున్న ప్రతి వార్త సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని దర్శకుడు అట్లీ వెల్లడించారు. యువ నటి ప్రీతీ ముకుందన్‌ను 'రాకా'లోని ఒక కీలక పాత్ర కోసం సంప్రదించినప్పటికీ, ఆమె బిజీ షెడ్యూల్ కారణంగా ఆ పాత్రను చేయలేకపోయారని అట్లీ తెలిపారు. ఇటీవల విడుదలైన 'బ్లాస్ట్' చిత్రంతో ప్రీతీ ముకుందన్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అంతకుముందు 'కన్నప్ప' చిత్రంలో నటించి తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువయ్యారు. ప్రస్తుతం పలు భాషల్లో వరుస అవకాశాలతో ఆమె బిజీగా ఉన్నారని తెలిపారు. ఇటీవల జరిగిన 'ఇదయం మురళీ' సినిమా ప్రీ-రిలీజ్ కార్యక్రమంలో పాల్గొన్న అట్లీ మాట్లాడుతూ, ప్రీతీ ముకుందన్‌ను ఈ చిత్రంలో నటింపజేయాలని భావించామని, అయితే ఆమె ముందే ఇతర చిత్రాలకు అంగీకరించడంతో తేదీలు కుదరకపోయాయని వివరించారు. ప్రీతీ చేయాల్సిన పాత్రను చివరకు నటి ఫెమినా జార్జ్‌కు అప్పగించినట్లు అట్లీ వెల్లడించారు. దీంతో 'రాకా'లో ఫెమినా జార్జ్ ఎలాంటి పాత్రలో కనిపించనున్నారనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. అల్లు అర్జున్--అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న తొలి చిత్రం కావడంతో 'రాకా'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. హై వోల్టేజ్ యాక్షన్, అత్యున్నత నిర్మాణ విలువలు, అంతర్జాతీయ స్థాయి సాంకేతికతతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. అల్లు అర్జున్ సరసన దీపికా పదుకోణె నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై మరింత ఆసక్తి పెరిగింది. త్వరలోనే చిత్రీకరణకు సంబంధించిన తదుపరి వివరాలను చిత్రబృందం ప్రకటించే అవకాశం ఉంది.

# చదువుకోసమే ఛాన్స్ వదులుకున్నా

## నటి హ్యూమా ఖురేషీ ఆసక్తికర వ్యాఖ్యలు



ప్రస్తుతం 'ఇడుపు కాయితం' చిత్రంతో కథానాయికగా పరిచయం కానున్న నటి నాగ దుర్గ, ఒకప్పుడు స్టార్ హీరో నాని నటించిన 'శ్యామ్ సింగరాయ్' సినిమాలో నటించే అవకాశాన్ని చదువు కోసం వదులుకున్నట్లు వెల్లడించారు. ఇటీవల తమిళ చిత్రం 'లవ్ ఓ లవ్' ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్ని పంచుకున్నారు. డిగ్రీ చదువుతో పాటు జర్నలిజం కోర్సు చేస్తున్న సమయంలో 'శ్యామ్ సింగరాయ్'లో సాయి పల్లవి స్నేహితురాలి పాత్రకు అవకాశం వచ్చిందని, అయితే పరీక్షలు ఉండటంతో ఆ అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చిందని నాగ దుర్గ తెలిపారు. విద్య తన జీవితంలో ఎంతో ముఖ్యమని, అందుకే చదువుకు ఆటంకం కలిగించే సినిమా అవకాశాలను అంగీకరించలేదని చెప్పారు. ఇదొక్కటే కాకుండా మరికొన్ని అవకాశాలను కూడా ఇదే కారణంతో తిరస్కరించినట్లు వెల్లడించారు. కూచిపూడి నర్తకిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నాగ దుర్గ, తర్వాత జానపద నృత్యం వైపు అడుగులు వేశానని తెలిపారు. ఫోక్ డ్యాన్స్ ద్వారా తనకు మరింత గుర్తింపు లభించిందని, సోషల్ మీడియా వల్ల జానపద కళలకు మంచి ఆదరణ పెరిగిందని చెప్పారు. ప్రస్తుతం జానపద గీతాలు, నృత్యాలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. సినిమాల ఎంపిక విషయంలో తాను ఒక ప్రత్యేక సూత్రాన్ని పాటిస్తానని నాగ దుర్గ తెలిపారు. ప్రతి సినిమా ప్రేక్షకులకు ఏదో ఒక మంచి సందేశాన్ని అందించేలా ఉండాలని భావిస్తానని చెప్పారు. తాను నటించిన 'కలివనం' మంచి సందేశంతో రూపొందిందని, ఇటీవల విడుదలైన 'ఇడుపు కాయితం' కూడా సమాజానికి ఉపయోగపడే అంశాన్ని చెప్పే చిత్రమని వెల్లడించారు. మంచి కథలు, విలువలతో కూడిన పాత్రలకే ప్రాధాన్యం ఇస్తానని ఆమె స్పష్టం చేశారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
గురువారం
09-07-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 180
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

# రామాయంపేట 'వై' జంక్షన్‌కు తక్షణమే ఫ్లైఓవర్ నిర్మించాలి

- 30 మంది ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వానికి చలనం లేదు
- స్పందించకపోతే రోడ్ల దిగ్బంధం తప్పదు
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



4



# ముత్తంగిలో నల్లమట్టి దందా!

## అనుమతుల పేర యథేచ్ఛగా తవ్వకాలు

- ముత్తంగి చెరువును మింగుతున్న ఘనులు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- కోట్లు పెట్టి టెండర్లు.. టిప్పర్ల కింద రోడ్లు విలవిల
- ప్రభుత్వ సొమ్ము బూడిదలో పోసిన పన్నీరేనా?
- రవాణా శాఖ కళ్ళముందే నల్ల మట్టి టిప్పర్ల జోరు
- ఇరిగేషన్ నిద్ర... మైనింగ్ గప్‌చుప్
- జిల్లా కలెక్టర్ స్పందిస్తేనే రవాణాకు బ్రేక్ ?
- నల్ల మాట్టి మాపియాకు ఇరిగేషన్ దాసోహం

పటాన్‌చెరు మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూములు, స్థానిక చెరువు శిఖం భూముల నుంచి నల్లమట్టిని యథేచ్ఛగా తరలిస్తూ కోట్ల రూపాయల వ్యాపారానికి తెరలేపారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లతో మట్టిని పట్టణ ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ వెంచర్లకు, వాణిజ్య నిర్మాణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నా.. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముత్తంగి చెరువు నుండి తరలిస్తున్న నల్లమట్టికి మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఒక్కో టిప్పర్ కు రూ. 10-15 వేల వరకు ధర పలుకుతుండడంతో రోజుకు లక్షల రూపాయల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.

- (నిఘా విభాగం-సిరిన్యూస్)



3



2

# రైతు డిస్కాం పేరుతో కాంగ్రెస్ కుట్రలు

## రైతులకు 24 గంటల విద్యుత్ గోవింద

- బస్వవేశ్వర-సంగమేశ్వర కోసం పాదయాత్ర చేస్తా
- సింగూరు ప్రాజెక్టులోని 40వేల ఎకరాలకు క్రాఫ్ హాలీడే
- ఎస్ఐఆర్‌పై బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి
- అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే హరీష్‌రావు

జోగిపేట, జూలై 08, (సిరి న్యూస్): రైతు డిస్కాం పేరుతో రాబోయే రోజుల్లో రైతులకు 24 గంటల విద్యుతో గోవింద...గోవింద అంటూ బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్‌రావు ఎద్దేవ చేసారు. బుధవారం అందోలులోని లక్ష్మినర్సింహ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లేవల్ ఏజేంట్‌లకు ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షత వహించారు. గతంలో రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలో రెండు డిస్కాంలు మాత్రమే ఉండేవని, ఎస్పీడీసీఎల్‌లో మన ప్రాంతం వచ్చేదని, అప్పులు తేవడానికి రైతు డిస్కాంను తీసుకువస్తున్నారని, కేవలం సోలార్ వల్లనే విద్యుత్‌ను ఉత్పత్తి చేసి రైతులకు అందజేస్తారని, అంటే కేవలం 7,8 గంటలు మాత్రమే భవిష్యత్తులో విద్యుత్ సరఫరా అవుతుందని మాజీ మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజాసంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తే...కాంగ్రెస్ ప్రజా పాలనలో పథకాలను స్కామ్‌లు చేస్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు.



# రైతు డిస్కాం పేరుతో కాంగ్రెస్ కుట్రలు

- రైతులకు 24 గంటల విద్యుత్ గోవింద
- బస్వవేశ్వర-సంగమేశ్వర కోసం పాదయాత్ర చేస్తా
- సింగూరు ప్రాజెక్టులోని 40వేల ఎకరాలకు క్రాఫ్ హాలీడే
- ఎస్ఐఆర్‌పై బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి
- అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే హరీష్‌రావు





జోగిపేట, జూలై 08, (సిరి న్యూస్): రైతు డిస్కాం పేరుతో రాబోయే రోజుల్లో రైతులకు 24 గంటల విద్యుతో గోవింద...గోవింద అంటూ బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్‌రావు ఎద్దేవ చేసారు. బుధవారం అందోలులోని లక్ష్మీనర్సింహ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లేవల్ ఏజేంట్‌లకు ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షత వహించారు. గతంలో రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలో రెండు డిస్కాంలు మాత్రమే ఉండేవని, ఎస్పీడీసీఎల్‌లో మన ప్రాంతం వచ్చేదని, అప్పులు తేవడానికి రైతు డిస్కాంను తీసుకువస్తున్నారని, కేవలం సోలార్ వల్లనే విద్యుత్‌ను ఉత్పత్తి చేసి రైతులకు అందజేస్తారని, అంటే కేవలం 7,8 గంటలు మాత్రమే భవిష్యత్తులో విద్యుత్ సరఫరా అవుతుందని మాజీ మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజాసంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తే...కాంగ్రెస్ ప్రజా పాలనలో పథకాలను స్కామ్‌లు చేస్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు.

## బీఆర్ఎస్ ఓట్లు తొలగించేందుకు బీజేపీ, కాంగ్రేస్ కుట్ర

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బీఆర్ఎస్ పార్టీకి చెందిన వాళ్ల ఓట్లను తొలగించేందుకు కుట్రలను చేస్తున్నార న్నారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కును పొందాలంటే ఎస్ఐఆర్ ఫామ్‌లను తప్పనిసరిగా నింపేలా బీఎల్ఏలు శ్రమించాలని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తయిన తర్వాత పార్టీ సభ్యత్వ నమోదు ఉంటుందని ఆయన తెలిపారు. చదువుకోని వారు చాలా మంది ఉంటారని, వారి ఫారములను స్వయంగా నింపి బీఎల్ఓలకు అందజేయాలన్నారు.

## 19వేల కోట్ల రైతు బంధు ఎగ్గొట్టిని ప్రభుత్వం

రైతులకు మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలని చెప్పిన రెవంత్‌రెడ్డి గడిచిన రెండున్నర ఏండ్ల పాలనలో రూ.19 వేల కోట్లను ఎగ్గొట్టారని ఆయన విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వకుండా, వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. గొర్రెలు, చేపల పంపిణీ ఊసేలేదని, దళిత బంధు రూ.12 లక్షలు ఏమైందని ఆయన ప్రశ్నించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్‌ల ద్వారా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. గురుకులాలు, విద్యుత్, బొగ్గు, సివిల్ సప్లయ్‌లతో పాటు ఇతరత్రా సంస్థలలో అనేక స్కామ్‌లు జరగాయన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని మాటా తప్పి ఇందిరమ్మ పరువు తీస్తున్నారని, ఈ పథకానికి రేవంత్ ఆత్మీయ భరోసాగా మార్చుకుంటే బాగుంటుందని ఆయన ఎద్దేవా చేశారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని వివిధ సందర్బాలలో రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాల దేవతల మీద ప్రమాణం చేసి మాట తప్పి రైతులను నిలువునా మోసం చేశారన్నారు. కల్యాణ లక్ష్మి డబ్బులు పెళ్లి జరిగిన నెలలోపు రావాల్సి ఉండగా, వారికి పిల్లలు పుట్టాక వస్తున్నాయన్నారు. సకాలంలో సరిపడ యూరియా ఇవ్వడం లేదని, రైతు పంటలకు భీమాను కల్పిస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారే తప్ప ఇప్పటికి అమలు చేయలేదన్నారు. ఢిల్లీకి కట్టల బ్యాగులు మోయడం తప్ప మరోపని రెవంత్‌రెడ్డికి లేదన్నారు.

## బస్వవేశ్వర–సంగమేశ్వర ప్రాజెక్టు సాధన కోసం పాదయాత్ర

బస్వవేశ్వర-సంగమేశ్వర ప్రాజెక్టు సాధన కోసం త్వరలో పాదయాత్రను చేపట్టేందుకు సిద్దంగా ఉన్నానని, నావెంట నడిచే వాళ్లు సిద్దంగా ఉండాలని హరీష్‌రావు అన్నారు. సింగూరు కాలువల ద్వారా ప్రస్తుతం అందోలు, పుల్కల్ మండలాలకు 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, బస్వవేశ్వర-సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తయితే అందోలు నియోజకవర్గంలో 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. నారాయణఖేడ్‌లోని బోరంచ అమ్మవారి నుంచి జహీరాబాద్‌లోని రే జింతల్‌లో సిద్దివినాయక అలయంలో పూజలు చేసి కాంగ్రేసోళ్లకు జ్ఞానోదయం కలగాలని మొక్కుదామన్నారు. బస్వవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టు పనులను ప్రారంభించే లా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొద్దామన్నారు. సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తులు నత్తనడకన సాగుతున్నాయని, ఈ సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జీ బాలమల్లు, నియోజకవర్గ ఇంచార్జీ పట్నం మాణిక్యం, జిల్లా నాయకులు నరహరిరెడ్డి, కాసాల బుచ్చిరెడ్డి, పి.నారాయణ, మనోహర్‌గౌడ్, శివశేఖర్, భవానీ నాగరత్నం గౌడ్, విజయ్ కుమార్, రామాగౌడ్, మీనాక్షి సాయికుమార్, లింగాగౌడ్, సంజీవయ్య, వీరభద్రరావు, భక్తుల వీరప్ప, వీరారెడ్డి, మహేష్ యాదవ్, జిన్నా విజయ్, పింటూ, ఇమ్రాన్, వెంకటేశం, శైలజ, ప్రవీణ్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ముత్తంగిలో నల్లమట్టి దందా!



పటాన్‌చెరు మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూములు, స్థానిక చెరువు శిఖం భూముల నుంచి నల్లమట్టిని యథేచ్ఛగా తరలిస్తూ కోట్ల రూపాయల వ్యాపారానికి తెరలేపారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లతో మట్టిని పట్టణ ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ వెంచర్లకు, వాణిజ్య నిర్మాణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నా.. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముత్తంగి చెరువు నుండి తరలిస్తున్న నల్ల మట్టికి మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఒక్కో టిప్పర్ కు రూ.10-15 వేల వరకు ధర పలుకుతుండడంతో రోజుకు లక్షల రూపాయల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.

-(నిఘా విభాగం-సిరిన్యూస్):

## అనుమతుల పేర యథేచ్ఛగా తవ్వకాలు

- ముత్తంగి చెరువును మింగుతున్న ఘనులు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- కోట్లు పెట్టి టెండర్లు.. టిప్పర్ల కింద రోడ్లు విలవిల
- ప్రభుత్వ సొమ్ము బూడిదలో పోసిన పన్నీరేనా?
- రవాణా శాఖ కళ్ళముందే నల్ల మట్టి టిప్పర్ల జోరు
- ఇరిగేషన్ నిద్ర... మైనింగ్ గప్‌చుప్
- జిల్లా కలెక్టర్ స్పందిస్తేనే రవాణాకు బ్రేక్ ?
- నల్ల మాట్టి మాపియాకు ఇరిగేషన్ దాసోహం

## అధికారుల 'మామూళ్ల' నిర్లక్ష్యం?

ఈ అక్రమ రవాణాపై స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు రెవెన్యూ, మైనింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. విజిలెన్స్, ఆర్టీఏ అధికారులు అప్పుడప్పుడు నామమాత్రపు తనిఖీలు చేసి జరిమానాలతో సరిపెడుతున్నారే తప్ప.. ఈ దందాను పూర్తిగా అరికట్టడం లేదని విమర్శలు వస్తున్నాయి. మట్టి మాఫియా నుంచి అధికారులకు భారీగా నెలవారీ మామూళ్లు అందుతున్నాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. పొలిటికల్ లీడర్ల అండదండలు ఉండటంతోనే ఈ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు.

## నిద్రావస్థలో మైనింగ్, ఇరిగేషన్ శాఖలు..

చెరువుల్లో మట్టి తీయడానికి అసలు మైనింగ్ శాఖ పర్మిషన్ ఉందా? ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే మట్టి మాఫియా జోరుకు అడ్డుకట్ట వేయడం లేదు. రాత్రి, పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఓవర్ లోడ్‌తో నడుస్తున్న టిప్పర్లు రోడ్లపై ఇష్టారాజ్యంగా వీర విహారం చేస్తున్నాయి. వీటి ఓవర్ స్పీడ్ ధాటికి టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనదారులు నిత్యం రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నా అధికారులు కనీసం కనికరించడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

## కోట్ల రూపాయల ప్రజాధనం మట్టి పాలు...

కోట్లు పెట్టి టెండర్లు వేసి నిర్మించిన కొత్త రోడ్లు ఈ భారీ టిప్పర్ల రాకపోకల వల్ల పూర్తిగా ధ్వంసమై కుంగిపోతున్నాయి. మాఫియా లాభాల కోసం ప్రజాధనం నట్టేట ముంచుతోంది. అసలే వర్షాలు లేక కరువు ముంచుకొస్తుంది. ఇలాంటి తరుణంలో చెరువులోని మట్టిని పరిమితికి మించి తోడేయడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా కనుమరుగవుతున్నాయి. దీనివల్ల ముత్తంగి ఇస్నాపూర్ తదితర కాలనీలు భవిష్యత్తులో తీవ్ర నీటి కష్టాలు ఎదుర్కొనే ప్రమాదం పొంచి ఉంది.

## కలెక్టర్ స్పందిస్తేనే న్యాయం.

ఈ నల్ల మట్టి దందా వెనుక అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు కీలక రాజకీయ నాయకుల హస్తం ఉందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వారి మద్దతు వల్లే మాఫియాకు కొండంత బలం చేకూరింది. కింది స్థాయి అధికారులు మత్తులో తూగుతూ అటువైపు కన్నెత్తి చూసే నాథుడే కరువైనందున ఈ అక్రమ రవాణాపై జిల్లా కలెక్టర్ స్వయంగా స్పందించి కఠిన చర్యలు తీసుకుంటేనే తప్ప ముత్తంగి చెరువుకు స్థానిక కాలనీవాసులకు రక్షణ ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. ఇలావుండగా ఇదే విషయాన్ని ఇరిగేషన్ అధికారులను వివరణ కోరగా కలెక్టర్ నుండి అనుమతులు ఉన్నాయని చెప్పడం గమనార్హం.

## ఇటుక బట్టీలకు క్యూ కట్టిన టిప్పర్లు

ఈ నల్ల మట్టిని తరలించడానికి వందలాది టిప్పర్లు ముత్తంగి చెరువు వద్ద నిత్యం క్యూ కడుతున్నాయి. ఇక్కడి నుండి యదేచ్ఛగా ఇంద్రేశం, ఐనోల్, కంజర్ల, గడ్డపోతారం, వావిలాల, బొంతపల్లి, దుండిగల్ ఇటుక బట్టీలకు మట్టిని అక్రమంగా తరలిస్తూ మాఫియా జేబులు నింపుకుంటోంది. కూత వేటు దూరంలో రెవెన్యూ, పోలీస్ స్టేషన్, ఆర్టీవో కార్యాలయం ఉన్నప్పటికీ వారి కళ్ళముందే వందలాది టిప్పర్లు నడుస్తున్నా ఎవరు కూడా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.









# రామాయంపేట 'వై' జంక్షన్‌కు తక్షణమే ఫ్లైఓవర్ నిర్మించాలి

- **30 మంది ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వానికి చలనం లేదు**
- **స్పందించకపోతే రోడ్ల దిగ్బంధం తప్పదు**
- **మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి**

**రామాయంపేట, జూలై 8 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని జాతీయ రహదారి-44పై హైదరాబాద్ రోడ్డులో ఉన్న 'వై' జంక్షన్‌ను మృత్యుకూడలిగా మారకుండా కాపాడాలంటే తక్షణమే ఫ్లైఓవర్ నిర్మించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రామాయంపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బైపాస్ రహదారి ప్రారంభమైనప్పటి నుంచి వై జంక్షన్ వద్ద వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఇప్పటివరకు సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోగా, మరెందరో తీవ్రంగా గాయపడ్డారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ప్రమాదం అనంతరం అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించడం, సమీక్షలు నిర్వహించడం, హామీలు ఇవ్వడం తప్ప శాశ్వత పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. ఇంకెంతమంది అమాయకుల ప్రాణాలు కోల్పోయిన తర్వాత ప్రభుత్వం స్పందిస్తుందని ప్రశ్నించిన ఆమె, జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలు, అధిక వేగంతో ప్రయాణించే వాహనాలు, కూడలి వద్ద సరైన ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం వల్ల ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో తాత్కాలిక భద్రతా చర్యలతో పాటు శాశ్వత పరిష్కారంగా ఫ్లైఓవర్ నిర్మించాలని, ప్రమాద హెచ్చరిక బోర్డులు, ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు వేగ నియంత్రణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## స్పందించకపోతే ప్రజా ఉద్యమాలు

ఫ్లైఓవర్ నిర్మాణంపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని పద్మా దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమస్యపై త్వరలోనే జిల్లా కలెక్టర్‌తో పాటు నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోతే ప్రజలను భాగస్వామ్యం చేసుకుని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అవసరమైతే రామాయంపేటలో రోడ్ల దిగ్బంధం చేపట్టి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం, మున్సిపల్ కౌన్సిలర్లు చౌదరి చరిత, కోక్కు ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, బసనపల్లి రాజు యాదవ్, హస్నుద్దీన్, ఉమామహేశ్వర్, పోల్కం నాగార్జున, మద్దేల రమేష్, ఎస్కే హైమద్, రొయ్యల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

